Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, సెప్టెంబరు 29, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 12 మంది భారత జాలర్లను అరెస్ట్ చేసిన శ్రీలంక



కొలంబో: శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని జాఫ్నా వద్ద ఆదివారం ఆ దేశ నేవీ 12 మంది భారతీయ జాలర్లను అరెస్ట్ చేయడంతోపాటు, వారి బోటును స్వాధీనం చేసుకుంది. ఆదివారం ఉదయం శ్రీలంక ప్రాదేశిక జలాల్లో డెల్ఫ్ట్ దీవి పక్కన అక్రమంగా చేపలు పడుతుండగా పట్టుకున్నామని నేవీ ఒక ప్రకటనలో తెలిపింది. కంకసేతురై హార్బర్‌కు మత్స్యకారులతోపాటు బోటును తరలించామంది. భారత్-శ్రీలంక ద్వైపాక్షిక సంబంధాలలో మత్స్యకారుల అంశం వివాదాస్పదంగా మారింది. శ్రీలంక నేవీ పాక్ జలసంధిలో భారత మత్స్యకారులపై కాల్పులు జరిపి, వారి పడవలను స్వాధీనం చేసుకోవడం పరిపాటిగా మారింది.



# ఆపరేషన్ తిలక్

### ఆసియా కప్ టైటిల్ నిలబెట్టుకున్న భారత్

### టీమిండియాను గెలిపించిన తిలక్ వర్మ

### ఫైనల్లో పాకిస్తాన్ చిత్తు

### 5 వికెట్లతో ఘనవిజయం

### కుల్దీప్ యాదవ్‌కు 4 వికెట్లు

దాదాపు 18 ఏళ్ల క్రితం... టి20 వరల్డ్ కప్ ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి భారత్ జగజ్జేతగా నిలిచింది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత మరోసారి చిరకాల ప్రత్యర్థితో ఆఖరి సమరంలో గెలిచే అవకాశం వచ్చింది... వరల్డ్ చాంపియన్‌గా తమ స్థాయికి తగిన అంచనాలతో భారత్ మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగింది. గత రెండు మ్యాచ్‌ల ఫలితాలు చూస్తే టీమిండియాకు విజయం అతి సులువు అనిపించింది. పాక్ బ్యాటింగ్ ముగిసిన తర్వాత లక్ష్యం మరీ చిన్నదిగా కనిపించింది. కానీ అనూహ్యంగా మ్యాచ్‌లో మలుపులు, ఉత్కంఠ, ఉద్వేగాలు... అన్నీ కలగలిసి మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకు వెళ్లింది. సంజు సామ్సన్, శివమ్ దూబేలు తలా ఓ చేయి వేయగా... హైదరాబాద్ ఆటగాడు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ అసలైన హీరోగా అవతరించాడు. ఒత్తిడిని అధిగమించి అద్భుత షాట్లతో చివరి వరకు నిలిచిన తిలక్ చిరస్మరణీయ ఆటతో భారత జట్టును ఆసియా కప్ విజేతగా నిలిపాడు. ఎన్ని టైటిల్స్ గెలిచినా ఫైనల్లో పాకిస్తాన్‌ను ఓడించి సాధించే ట్రోఫీలో కిక్కే వేరు అని మరోసారి రుజువైంది.

దుబాయ్: ఆసియా కప్ టి20 టోర్నీలో భారత్ విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా టోర్నీ చరిత్రలో 9వ సారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం హోరాహోరీగా సాగిన ఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను

(మిగతా 2వ పేజీలో)



# కరూర్ ఘటనలో 40కి చేరిన మరణాలు

### ఘటనపై 24 గంటల్లో నివేదిక సమర్పించాలని గవర్నర్ ఆదేశం

### ఘటనకు భద్రతా వైఫ్యలమే కారణమన్న అన్నాడీఎంకే

### బాధిత కుటుంబాలకు 20 లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన విజయ్

చెన్నై: తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రికళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ ప్రచార కార్యక్రమంలో చోటుచేసుకున్న తొక్కిసలాట ప్రమాదమా.. లేక ఏదైనా కుట్ర జరిగిందా? అనే అనుమానాలు తీవ్రమవుతున్నాయి. ఈ ఘటనపై సీబీఐ లేదా సిట్ విచారణ కోరుతూ ఆ పార్టీ న్యాయవాద విభాగం మధురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది. తొక్కిసలాట ఘటనతో తమిళనాడు సీఎం స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌తో పాటు పలువురు మంత్రులు రాత్రికి రాత్రే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏడీజీపీ దేవిడ్సన్ దేవాశీర్వాదంతో పాటు ఐదుగురు ఐజీలు, డీజీఐలు ఘటనా స్థలంలో విచారణను వేగవంతం చేశారు. ఈ ఘటనలో మొత్తం 40 మంది మరణించినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 14 మంది పురుషులు, 17 మంది మహిళలు, 9 మంది చిన్నారులు ఉన్నారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, మరో వంద మందికి పైగా చికిత్స పొందుతున్నట్టు తెలిపింది. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత పళనిస్వామితో పాటు డీఎండీకే, బీజేపీ, తదితర పార్టీ ల నేతలంతా

(మిగతా 2వ పేజీలో)

# చెరువుల్ని చెరబడితే తాటతీస్తాం

### మూసీ నదికి పునరుజ్జీవం కల్పించి తీరుతాం

### ఒక్క పేద వాడిని కూడా ఇబ్బంది పడనీయం

### బతుకమ్మ కుంటకు వీహెచ్ పేరు

### అంబర్‌పేట వైపు రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం

### అంబర్‌పేటలో మినీ సెక్రటేరియట్ కడతాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్: హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, నాలాలను రక్షించడంతోపాటు మూసీకి పునరుజ్జీవం కల్పించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చెరువుల్ని చెరబడితే తాట తీస్తామని హెచ్చరించారు. హైడ్రా పునరుజ్జీవం కల్పించిన అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను ఆదివారం సీఎం ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతిపాదన మేరకు ఈ చెరువుకు కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు పేరు పెట్టనున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**విశ్వేశ్వరయ్య ఆలోచనలతో మూసీ ప్రక్షాళన..**

కోవిడ్ తర్వాత పర్యావరణ మార్పులతో దేశవ్యాప్తంగా కుంభవృష్టి కురుస్తోందని, ఒకటి రెండు గంటల్లోనే 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతోందని సీఎం తెలిపారు. దీన్ని ముందే ఊహించి చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ ప్రారంభించినట్లు వెల్లడించారు. 'నిజాం హయాంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇచ్చిన ప్రణాళిక ఆధారంగానే ఇప్పు డు మూసీని అభివృద్ధి చేయనున్నాం. నగరంలోని ఎమ్మెల్యేలు వారివారి పరిధిలో మూసీతోపాటు బఫర్‌జోన్‌లో నివసిస్తున్న పేదల వివరాలు సేకరించండి. వారందరికీ ప్రభు త్వం న్యాయం చేస్తుంది. హైడ్రా పెట్టినప్పుడు కొందరికి అర్థం కాలేదు. అర్థమైన కబ్జాకోరులు బురద చల్లాలని చూశారు. ఓర్పు, సహనం, సమయస్ఫూర్తితో ముందుకు వెళ్లాం. గుంటూరు, గుడివాడ, అమెరికాలో చదివి వచ్చిన వాళ్లకు పేదరికం అంటే విహారయాత్ర లాంటిది. బెంజ్ కార్లలో తిరుగుతూ పేదల కష్టాలు చూస్తున్నం అంటారు. నేను చిన్నప్పటి నుంచి పేదల మధ్యలో, వారి కష్టాలను చూస్తూ పెరిగాను. మూసీని అభివృద్ధి చేసిన తర్వాత చుట్ట చుట్టి ఇంటికి పట్టుకుపోతానా? విదేశాలకు తరలించేస్తానా? అభివృద్ధి చేసి అనర్థాలు తగ్గించాలనే లక్ష్యంతో పని చేస్తు న్నా. మూసీతోపాటు బఫర్‌జోన్‌లో నివసిస్తున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తాం. దీనికోసం త్వరలో ప్రత్యేక సమీక్ష నిర్వహించి అధికారులను క్షేత్రస్థాయికి పంపిస్తాం. వాళ్లు ఇచ్చే నివేదిక ఆధారంగా పునరావాస చర్యలు తీసు కుంటాం. అంబర్‌పేటలో అన్ని విభాగాల కార్యాలయాలతో ఓ మినీ సెక్రటేరియట్ నిర్మి స్తాం. డిసెంబర్ 9 లోపే అనుమతులు, నిధులు మంజూరు చేస్తాం'అని ప్రకటించారు.

**కబ్జా చేసిన వ్యక్తే ఆ నాయకుడికి పూలు చల్లాడు..**

'బతుకమ్మ కుంటను ఓ వ్యక్తి కబ్జా చేశాడు. అతడే ఆ నాయకుడు (ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి) వస్తే ఆకాశం నుంచి పూలు చల్లాడు. బతుకమ్మ కుంటను చెర విడిపించి కేవలం 100 రోజుల్లో అభివృద్ధి చేశాం. తమ్మిడికుంటలో నిర్మించిన ఎన్ కన్వెన్షన్ యజమాని నాగార్జున

(మిగతా 2వ పేజీలో)

# ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

### కృష్ణానదిపై కర్ణాటక కుట్రను నిలువరించే దమ్ముందా?

### నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి

### రాహుల్‌గాంధీ తనను ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంలో ఉన్నాడు

### ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం

### సీఎం సొంత గడ్డ నుంచే స్థానిక ఎన్నికల శంఖారావం

### అచ్చంపేటలో బీఆర్ఎస్ జనగర్జన బహిరంగ సభలో కేటీఆర్






## జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పరిశీలకులను నియమించిన కేంద్ర ఎన్నికల సంఘం



## 1న బంగాళాఖాతంలో అల్పపీడనం

మరోవైపు ఈశాన్య అరేబియన్ సముద్రంలోనూ అల్పపీడనం ఏర్పడే అవకాశం


రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మూడురోజుల పాటు వర్షాలు

# కాల్పుల విరమణ కుదరదు

### మావోయిస్టులు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాలి

### ఆయుధాలు వదిలేస్తే ఒక తూటా కూడా పేల్చం

### లొంగిపోయే వారికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతాం: అమిత్ షా



న్యూఢిల్లీ: మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రతిపాదనను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తిరస్కరించారు. వారిపై దాడుల ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను నిలిపివేయాలని, కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు 15 రోజుల క్రితం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. దీనిపై అమిత్ షా ప్రతిస్పందించారు. వారు ఆయుధాలు వదిలేసి లొంగిపోతామంటే కచ్చితంగా స్వాగతిస్తామని అన్నారు. ఆయుధాలు విడిచిపెట్టిన వారిపై భద్రతా బలగాలు ఒక్క తూటా కూడా పేల్చబోవని స్పష్టంచేశారు. మావోయిస్టుల ప్రతిపాదనపై అమిత్ షా మాట్లాడడం ఇదే మొదటిసారి. ఆదివారం జరిగిన 'నక్సల్ ముక్త్ భారత్' సదస్సులో అమిత్ షా ప్రసంగించారు. ఆయుధం చేతపట్టిన తీవ్రవాదులపై కాల్పులు ఆపాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టంచేశారు. కాల్పుల విరమణ ఉండదని అన్నారు. నిజంగా లొంగిపోవాలని కోరుకుంటే కాల్పుల విరమణతో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
సోమవారం, సెప్టెంబరు 29, 2025

# కరూర్ ఘటనలో 40కి చేరిన మరణాలు



కరూర్‌కు చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ ఘటన ప్రభుత్వ భద్రతా వైఫ్యలమే కారణమని పళనిస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. జనం పెద్దఎత్తున తరలి వస్తున్నారన్న విషయాన్ని గ్రహించడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. విజయ్ సైతం ముందస్తు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేసుకుని ఉండాల్సిందని హితవు పలికారు. కాగా.. ఈ ఘటనపై 24 గంటల్లో నివేదిక సమర్పించాలని తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి డీఎంకే ప్రభుత్వాన్ని ఆదేశించారు.

**సీబీఐ దర్యాప్తునకు టీవీకే డిమాండ్**

కరూర్‌లో బాధితుల సమాచారం, మరికొందరు వైరల్ చేస్తున్న వీడియోల ఆధారంగా ఈ ఘటన ప్రమాదమా? లేక కుట్ర జరిగిందా..? అన్న అనుమానాలకు దారితీసింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ టీవీకే న్యాయవాది విభాగం బృందం చెన్నైలో న్యాయమూర్తి దండపాణిని కలిసి సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. ప్రచారంలో రాళ్లు విసిరినట్టు, లాఠీచార్జ్ జరిగినట్టు వైరల్ అవుతున్న వీడియోల ఆధారంగా ఈ ఘటన పథకం ప్రకారం జరిగిన కుట్రగా న్యాయమూర్తికి వివరించారు. కేసును సీబీఐ లేదా సిట్ ద్వారా విచారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పిటిషన్ దాఖలు చేస్తే సోమవారం మధ్యాహ్నం విచారణకు స్వీకరిస్తామని న్యాయమూర్తి సూచించగా.. ఆ దిశగా మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలుకు చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాల వారికి రూ.20 లక్షల చొప్పున విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడ్డ వారికి రూ.2 లక్షల చొప్పున ప్రకటించారు. తాను సైతం కరూర్ వెళ్లేందుకు సిద్ధమైనా, పోలీసుల నుంచి అనుమతి రాలేదు. కాగా.. విజయ్ ఇంటివైపు కొన్ని విద్యార్థి సంఘాలు దూసుకెళ్లడంతో ఆ పరిసరాలన్నీ సీఆర్‌పీఎఫ్ భద్రతా వలయంలోకి తీసుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో విజయ్ ప్రచారాలపై నిషేధం విధించాలని కోరుతూ సెంథిల్ కన్నన్ అనే బాధితుడు హైకోర్టులో పిటిషన్ వేశాడు. ఇదిలావుండగా కరూర్ ఘటనకు బాధ్యులుగా టీవీకే పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మది అళగన్, ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్, సీనియర్ నేత నిర్మల్‌కుమార్‌తో పాటు ఇతరులు అని పేర్కొంటూ మొత్తం నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనపై జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ విచారణ ప్రారంభించింది. వేలుస్వామిపురంలో పరిశీలన, విచారణ జరిగింది. ఘటన సమయంలో విద్యుత్ సరఫరా ఆపేశారంటూ కొందరు, ఒక్కసారిగా జనం తోసుకొచ్చారంటూ మరికొందరు, అంబులెన్స్‌లు వరుసగా రావడంతో వాటికి దారి ఇచ్చే సమయంలో తోపులాట జరిగిదంటూ మరికొందరు తెలిపారు.

# ఆపరేషన్ తిలక్



చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 57బీ 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా, ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 46బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 58 బంతుల్లో 84 పరుగులు జోడించారు. పాక్ కేవలం 33 పరుగులకే చివరి 9 వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ (4/30) ఆకట్టుకోగా... బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా 2 వికెట్లు తీశారు. అనంతరం భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' తిలక్ వర్మ (53 బంతుల్లో 69 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీ సాధించగా... శివమ్ దూబే (22 బంతుల్లో 33బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు సామ్సన్ (21 బంతుల్లో 24బీ 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచి విజయంలో కీలక పాత్ర పోషించారు.

**రాణించిన ఓపెనర్లు...**

భారత్‌తో ఆడిన సూపర్-4 మ్యాచ్ తరహాలోనే ఈసారి కూడా పాక్ ఇన్నింగ్స్ జోరుగా మొదలైంది. ఓపెనర్లు ఫర్హాన్, ఫఖర్ పదునైన షాట్లతో సరైన పునాది వేశారు. ముఖ్యంగా ఫర్హాన్ దూకుడు ప్రదర్శిస్తూ బుమ్రా ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. పవర్‌ప్లేలో 45 పరుగులు చేసిన జట్టు... తర్వాతి 4 ఓవర్లలో 42 పరుగులు రాబట్టడంతో 10 ఓవర్లు ముగిసేసరికి స్కోరు 87 పరుగులకు చేరింది. గత మ్యాచ్‌లో భారత్‌పై పాక్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 91 పరుగులు సాధించింది. 35 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఫర్హాన్‌ను వరుణ్‌ను అవుట్ చేయడంతో పాక్ తొలి వికెట్ కోల్పోయింది. మూడో స్థానంలో వచ్చిన సయీమ్ అయూబ్ (14) ఈసారి రెండంకెల స్కోరు చేయగలిగాడు. 12.4 ఓవర్లలో జట్టు స్కోరు 113/1 వద్ద నిలిచింది. ఈ దశలో మరో 44 బంతులు మిగిలి ఉండగా పాక్ భారీ స్కోరు సాధించడం ఖాయమనిపించింది. అయితే భారత బౌలర్లు చెలరేగడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. పాక్ బ్యాటర్లు ఎవరూ కనీసం క్రీజ్‌లో నిలవలేక చెత్త షాట్లతో వరుసగా వికెట్లు సమర్పించుకున్నారు. వరుసగా నాలుగు ఓవర్లలో ఒక్కో వికెట్ చొప్పున అయూబ్, హారిస్ (0), ఫఖర్, తలత్ (1) వెనుదిరిగారు. ఆ తర్వాత ఒకే ఓవర్లో మూడు వికెట్లతో కుల్దీప్ పాక్ పని పట్టాడు. అతడిని ఎదుర్కోలేక సల్మాన్ (8), అఫ్రిది (0), ఫహీమ్ (0) అవుటయ్యారు. మిగిలిన రెండు వికెట్లు తీసేందుకు భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. 39 బంతుల వ్యవధిలో పాక్ చివరి 9 వికెట్లు చేజార్చుకుంది!

**కీలక భాగస్వామ్యాలు...**

ఛేదనలో భారత్ ఆరంభంలో తడబడింది. అద్భుత ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5)ను నిలువరిచడంలో పాక్ సఫలం కాగా... కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుబ్‌మన్ గిల్ (12) కూడా విఫలమయ్యారు. దాంతో స్కోరు 20/3కి చేరింది. ఈ దశలో తిలక్, సామ్సన్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు చక్కటి షాట్లతో ఇన్నింగ్స్‌ను నడిపించారు. నాలుగో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జత చేసిన అనంతరం సామ్సన్ వెనుదిరిగాడు. అయితే తిలక్, దూబే భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా పయనించింది. వీరిద్దరు 40 బంతుల్లోనే 60 పరుగులు జోడించడంతో జట్టు విజయం దాదాపుగా ఖాయమైంది. విజయానికి 10 పరుగుల దూరంలో దూబే అవుటైనా... తిలక్, రింకూ సింగ్ (4 నాటౌట్) కలిసి మ్యాచ్‌ను ముగించారు.

**బుమ్రా అలా...**

భారత్‌తో గత మ్యాచ్‌లో పాక్ బౌలర్ రవూఫ్ యుద్ధంలో భారత విమానాలు నేలకూలినట్లుగా సైగలు చేస్తూ తమ దుర్బుద్ధిని ప్రదర్శించాడు. దీనిపై అతనికి ఐసీసీ జరిమానా కూడా విధించింది. ఫైనల్లో చక్కటి బంతితో రవూఫ్‌ను బుమ్రా బౌల్డ్ చేశాడు. వెంటనే బుమ్రా కూడా అదే తరహాలో విమానం నేలను ఢీకొట్టినట్లుగా సైగ చేస్తూ రవూఫ్‌ను సాగనంపడంతో స్టేడియం హోరెత్తిపోయింది.

**రూ. 21 కోట్ల నజరానా**

ఆసియా కప్ గెలిచిన టీమిండియాకు బీసీసీఐ భారీ ప్రోత్సాహకం ప్రకటించింది. జట్టు సభ్యులతో పాటు సహాయ సిబ్బందికి కలిపి రూ. 21 కోట్ల నజరానా ఇస్తున్నట్లు పేర్కొంది. '3 దెబ్బలు, 0 స్పందన, ఆసియా కప్ చాంపియన్స్, కావాల్సిన సందేశం అందించాం' అని బీసీసీఐ ట్వీట్ చేసింది.

**ట్రోఫీని స్వీకరించని భారత జట్టు**

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ తర్వాత అనూహ్యం చోటు చేసుకుంది. మ్యాచ్ ముగిసి గంట సమయం దాటినా బహుమతి ప్రదానోత్సవం జరగలేదు. దాంతో ఏం జరిగిందనే అంశంపై చర్చ మొదలైంది. భారత జట్టు విజేత ట్రోఫీని స్వీకరించే విషయంలో వివాదం నెలకొనడమే అందుకు కారణమని తేలింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ అయిన మొహసిన్ నఖ్వీ చేతుల మీదుగా కప్‌ను అందుకునేది లేదని టీమిండియా స్పష్టం చేసింది. చివరకు నఖ్వీ నుంచి మాత్రమే కాదు...తాము అసలు ట్రోఫీని తీసుకునేది లేదని సమాచారం ఇచ్చింది. దాంతో నిర్వాహకులు ట్రోఫీ ప్రదానోత్సవం లేకుండానే కార్యక్రమాన్ని ముగించారు. తిలక్, దూబే, అభిషేక్ మాత్రం తమ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు.

# ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

**కృష్ణానదిపై కర్ణాటక కుట్రను నిలువరించే దమ్ముందా?**

**నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి**

**రాహుల్‌గాంధీ తనను ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంలో ఉన్నాడు**

**ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**సీఎం సొంత గడ్డ నుంచే స్థానిక ఎన్నికల శంఖారావం**

**అచ్చంపేటలో బీఆర్ఎస్ జనగర్జన బహిరంగ సభలో కేటీఆర్**



నాగర్‌కర్నూల్: కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తోందని, నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఆల్మట్టి పనులు ఆపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్ రోడ్‌షో నిర్వహించిన అనంతరం జరిగిన జనగర్జన బహిరంగసభలో మాట్లాడారు. ఆల్మట్టి నిర్మాణంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుంచే పోరాటం సాగిందన్నారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం రూ.70వేల కోట్లతో ఆల్మట్టి ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇదే జరిగితే కృష్ణానది నుంచి పాలమూరుకు ఒక్క చుక్కనీరు కూడా రాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పనులు ఆపాలని కోరారు. నల్లమల పులిగా గర్జిస్తారా? లేక పిల్లిలా ఇంట్లో కూర్చుంటారా? సీఎం రేవంత్ తేల్చుకోవాలన్నారు. అప్పుడే ఆయన నల్లమల పులో లేక నక్కో తేలుతుందని చెప్పారు. రాహుల్‌గాంధీ తనను సీఎం పదవి నుంచి ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంతో రేవంత్ గడుపుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద చేపట్టిన నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని కేటీఆర్ చెప్పారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన 10 శాతం పనులను సీఎం రేవంత్ రెండేళ్లు గడిచినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఈ ప్రాజెక్టును ముట్టుకోవడం లేదన్నారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమారుర్‌రెడ్డి, కేసీఆర్ వంటి నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ సీఎం రేవంత్ తరహాలో హీనంగా మాట్లాడలేదని కేటీఆర్ చెప్పారు. గుడ్లతో గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటూ గలీజు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రం దివాలా తీసిందని, కేన్సర్ పేషెంట్‌లా ఉందంటూ, తనను కోసినా రూపాయి రాదంటూ మాట్లాడటం ఆయన చిల్లర బుద్ధికి నిదర్శనమన్నారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే ఓడినా కేసీఆర్ గెలుస్తారని ఇక్కడి ప్రజలు అనుకున్నారని, రాష్ట్రమంతా ఇలాగే అనుకునే మోసపోయారని కేటీఆర్ చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గత ఏడాది మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు చేసి నోట్ల కట్టలు దొరికాయని వార్తలు వచ్చాయని, ఇప్పుడు ఈడీ, మంత్రి ఎవరూ నోరు విప్పడం లేదని చెప్పారు. దీనిని బట్టే కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని తెలుస్తోందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సభలో ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డితోపాటు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# చెరువుల్ని చెరబడితే తాటతీస్తాం

నాకు మంచి మిత్రుడు. ఖాళీ చేయమని చెప్పినా వినకపోవడంతో మా అధికారులు దానిని కూల్చేశారు. ఇప్పుడు ఆయనే ముందుకు వచ్చి రెండు ఎకరాలు అప్పగించారు. ఎవరైనా తక్కు వ రేటుకు ఇస్తున్నామని ప్రభుత్వ స్థలాలను అమ్మితే తీసుకోవద్దు. మూసీ నిర్వాసితులకు శాశ్వత ఇళ్లను నిర్మించి ఇస్తాం. ప్రగతి భవన్‌కు జ్యోతిరావు పూలే పేరు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వీహెచ్ సలహాలతో చేసినవే'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు బతుకమ్మ కుంటకు పునరుజ్జీవం కల్పించడం ఆరంభం మాత్రమేనని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. చెరువు చుట్టూ ఉన్న పేదల ఇళ్లను కూల్చకుండానే చెరువును అభివృద్ధి చేశామని వివరించారు. అంబర్‌పేట నియోజకవర్గానికి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. ఇక్కడ చేసిన అభివృద్ధి ఏమీ లేదని కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు విమర్శించారు.

# 1న బంగాళాఖాతంలో అల్పపీడనం

**మరోవైపు ఈశాన్య అరేబియన్ సముద్రంలోనూ అల్పపీడనం ఏర్పడే అవకాశం**

**దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మూడురోజుల పాటు వర్షాలు**

హైదరాబాద్: ఉత్తర బంగాళాఖాతం, దానికి సమీపంలోని మధ్య బంగాళాఖాతంలో అక్టోబర్ 1వ తేదీన ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మంగళవారం నాటికి అదే ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడుతుందని, ఆ తర్వాత ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఉత్తర, మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని, మంగళవారం నాటికి ఈశాన్యం అరేబియన్ సముద్ర ప్రాంతంలో మరో అల్పపీడనంగా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ఒకటి పశ్చిమ విదర్భ, దాని సమీపంలోని మధ్య మహారాష్ట్ర ప్రాంతంలోని అల్పపీడన కేంద్రం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఉత్తర కోస్తా ఆంధ్రా నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోందని, ఇది సముద్ర మట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉందని వివరించింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వివరించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి.

**రెండ్రోజుల్లో ముగియనున్న నైరుతి సీజన్**

నైరుతి రుతు పవనాల సీజన్ మరో రెండు రోజుల్లో ముగియనుంది. జూన్1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకున్న మధ్య కాలాన్ని నైరుతి రుతు పవనాల సీజన్‌గా పరిగణిస్తారు. ప్రస్తుతం నైరుతి రుతు పవనాల ఉపసంహరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇప్పటికే పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి నైరుతి రుతు పవనాల ఉపసంహరణ పూర్తి కాగా, వచ్చేనెల రెండో వారం చివరి నాటికి భారత భూభాగం నుంచి పూర్తిగా తిరోగమిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈసారి నైరుతి రుతు పవనాల సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురిశాయి. తొలి అర్ధభాగం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నమోదైనా, ఆ తర్వాత రుతు పవనాల కదలికలు అత్యంత చురుగ్గా ఉండడంతో వానలు జోరందుకున్నాయి. నైరుతి సీజన్‌లో రాష్ట్రంలో సగటున 74.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటికే 98.48 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే దాదాపు 35 శాతం అధిక వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజుల్లో రాష్ట్రంలో కురిసే వర్షాలతో సీజన్ వర్షపాతం 100 సెంటీమీటర్లు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా, 18 జిల్లాల్లో అధిక వర్షపాతం, ఏడు జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా పరిశీలిస్తే... 147 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 291 మండలాల్లో అధిక వర్షపాతం, 181 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. 2 మండలాల్లో లోటు వర్షపాతం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పరిశీలకులను నియమించిన కేంద్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్: తెలంగాణలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరగనున్న ఉపఎన్నిక పర్యవేక్షణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం కేంద్ర పరిశీలకులను నియమించింది. దేశవ్యాప్తంగా బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఎనిమిది రాష్ట్రాల్లో ఉపఎన్నికల కోసం మొత్తం 470 మంది సీనియర్ అధికారులను నియమించినట్టు కమిషన్ ప్రకటి ంచింది. ఈ పరిశీలకుల్లో 320 మంది ఐఏఎస్, 60 మంది ఐపీఎస్, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్,ఐసీఏఎస్ తదితర సేవలకు చెందినవారని కమిషన్ వివరించింది. వీరు ఎన్నికల ప్రక్రియలో న్యాయం, పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించడమే లక్ష్యం గా పర్యవేక్షిస్తారు. ఎన్నికల సమయంలో చట్టం, శాంతిభద్రతల పరిస్థితిని పరిశీలిం చేందుకు జనరల్, పోలీసు పరిశీలకులు వ్యవహరించగా, అభ్యర్థులు ఖర్చు చేసే ఎన్నికల వ్యయాన్ని గమనించేందుకు ఎక్స్పెండిచర్ పరిశీలకులను నియమించామని కమిషన్ తెలిపింది. కేంద్ర పరిశీలకులు ఎన్నికల సంఘానికి "కళ్ళు- చెవులు"గా వ్యవహరిస్తారని, సమయానుకూలంగా నివేదికలు పంపుతారని కమిషన్ పేర్కొంది. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణతో పాటు ఓటర్ల అవగాహన, పాల్గొనటానికి కూడా వారు సహకరించనున్నారు. జమ్మూ కశ్మీర్ (బడ్గామ్, నాగ్రోటా), రాజస్థాన్ (ఆంటా), ఝార?ండ్ (ఘాట్శిలా), పంజాబ్ (తర్న్ తారన్), మిజోరాం (డంపా), ఒడిశా (నుఅపాడా)లో జరగనున్న ఉపఎన్నికల్లో కూడా ఈ పరిశీలకులను నియమించినట్టు కమిషన్ ప్రకటించింది.

# కాల్పుల విరమణ కుదరదు

సంబంధం లేదని సూచించారు. ఇటీవలి కాలంలో మావోయిస్టుల పేరుతో రకరకాల లేఖలు విడుదల చేస్తూ ప్రజలను గందరగోళ పరుస్తున్నారని ఆక్షేపించారు. కాల్పుల విరమణతో సంబంధం లేకుండా లొంగిపోవచ్చని పేర్కొన్నారు. లొంగిపోయే మావోయిస్టులకు రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతామని, ఆకర్షణీయమైన పునరావాస ప్యాకేజీ ఇస్తామని వెల్లడించారు. దేశంలో వామపక్ష తీవ్రవాదానికి కమ్యూనిస్టు పార్టీలు సైద్ధాంతిక మద్దతు ఇస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. ప్రభుత్వాలు దేశ అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం వల్లే మావోయిస్టులు పుట్టుకొస్తున్నారంటూ కమ్యూనిస్టులు చేస్తున్న వాదనను ఖండించారు. నిజానికి మావోయిస్టుల హింసాకాండ కారణంగానే అభివృద్ధి ఫలాలు దేశంలో కొన్ని ప్రాంతాలకు దశాబ్దాలుగా చేరడం లేదని ఆరోపించారు. అభివృద్ధిని రెడ్ టెర్రర్ అడ్డుకుంటోందని మండిపడ్డారు. నక్సలైట్లు హత్యలు చేయకుండా, హింసకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకుంటే నక్సలిజం అంతమవుతుందని కొందరు చెబుతున్నారని, అందులో ఎంతమాత్రం వాస్తవం లేదని ఉద్ఘాటించారు. సమాజంలోని వ్యక్తులు తెరపైకి తీసుకొచ్చిన సిద్ధాంతం వల్లనే నక్సలిజం పెరిగిందని గుర్తుచేశారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి నక్సలిజం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని అమిత్ షా ప్రకటించారు. ఆయుధాలతో అడవుల్లో సంచరిస్తున్న వ్యక్తులకు గిరిజనుల బతుకుల గురించి ఎలాంటి పట్టింపు లేదని ఆక్షేపించారు. దేశ ప్రజలు ఇప్పటికే తిరస్కరించిన వామపక్ష సిద్ధాంతాన్ని బతికించుకోవడానికి మావోయిస్టులు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను వెంటనే ఆపాలంటూ సీపీఐ, సీపీఎం లేఖలు రాయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నక్సల్స్ బాధితుల హక్కుల గురించి వీరు ఎందుకు మాట్లాడడం లేదని మండిపడ్డారు. 1960వ దశకం నుంచి వామపక్ష తీవ్రవాదం వల్ల ప్రాణాలు కోల్పోయినవారికి అమిత్ షా నివాళులర్పించారు. పశుపతినాథ్ నుంచి తిరుపతి దాకా అంటూ నక్సలైట్లు జపం చేస్తున్నారని, అది చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని చెప్పారు. జమ్మూకశ్మీర్‌ను కాపాడాలన్న లక్ష్యంతో ఆర్టికల్ 370ని రద్దుచేశామని, ఆ తర్వాత అక్కడ భద్రతా సిబ్బంది మరణాలు 65 శాతం, సాధారణ పౌరుల మరణాలు 77 శాతం తగ్గిపోయాయని అమిత్ షా స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నరం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ఆధ్వర్యంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



## కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జూబ్లీహిల్స్ 28 సెప్టెంబర్ (వాయిస్ టుడే): పూలనును దైవంగా కొలిచే గొప్ప సంస్కృతి మన తెలంగాణ బతుకమ్మ పండుగ అని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్, షేక్పేట్ డివిజన్లో కంజర్ల విజయలక్ష్మి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్పేట్ డివిజన్ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.




## అభివృద్ధికి ప్రతీకగా అమీన్పూర్ మున్సిపాలిటీ

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మూడు కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అమీన్పూర్: అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, టైలర్స్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లికార్జున హిల్స్, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు,. యూజీడి పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.. దశాబ్దాల కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టామని తెలిపారు.. మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు అందిస్తున్నట్లు తెలిపారు.. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసి నియోజకవర్గం నాయకులు,ప్రజలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు కలిశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులపై దాడి చేయడం హేయమైన చర్య

### పర్యావరణ పరిరక్షకుడు రవీందర్ ముదిరాజ్..



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): దుండిగల్ మున్సిపల్ బాదురుపల్లిలో శనివారం పారిశుధ్య, కార్మి కులపై దాడి జరగడం హేయమైన చర్య అని సామాజికవేత్త, పర్యావరణ పరిరక్షకుడు రవీందర్ ముదిరాజ్ అన్నారు. పారిశు ద్ధ కార్మికుల దాడిపై అమెరికాలో ఉన్న రవీందర్ ముదిరాజ్ ఆదివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. పారిశుద్ధ కార్మికులపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక ముందు చెత్తను రోడ్డు పై వేసే వారికి గుణపాఠం రావాలి అంటే వారి ఫొటోలు తీసి, పోలీస్ స్టేషన్, లో, పెట్టి నట్లు, వార్డు ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్, బహిరంగ ప్రదేశాల్లో లో పెట్టాలని దీని ద్వారా ప్రతి ఒక్కరికి భయం అనేది ఉంటుందని తెలిపారు. ఎండనక, వాననక నిత్యం కష్టపడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచే పారిశుద్ధ కార్మికుల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. పర్యవరణ ప్రేమికుడిగా,సామాజిక కార్యకర్త గా తాను నా వంతు కృషిగా కొన్ని సంవత్సరాల నుండి రోడ్లు పై చెత్త వేయరాదని మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.



## నూతన డ్రైనేజ్ లైన్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్

జూబ్లీహిల్స్ 28 సెప్టెంబర్ (వాయిస్ టుడే)బీ బోరబండ లోని స్వరాజ్ నగర్ లో 7.5 లక్షల వ్యయంతో డ్రైనేజీ లైన్ కి సంబంధించిన పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్,బోరబండ కార్పొరేటర్ మొహమ్మద్ బాబా ఫసియుద్దీన్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఇర్రిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ బాబు . అనంతరం స్వరాజ్ నగర్ లొ పర్యటించడం పలు అభివృద్ధి పనులను అధికారులని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్, బస్తీ అధ్యక్షులు రాజి, తలారి అనిల్, రజాక్, సత్యనారాయణ,రవి కుమార్, రవి వర్మ, గోపి, బాల రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్లోని మహంకాళి ఆలయంలో ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డిల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహంకాళి అమ్మ ఆలయ చైర్మన్ సాంప్రదాయబద్ధంగా ఉప్పల్ కార్పొరేటర్ మంథముల రజిత పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసి అమ్మవారి ఆశీస్సులు వారికి ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. **- ఉప్పల్, వాయిస్ టుడే ప్రతినిధి**



## భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

### బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 28: బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, చిరునవ్వుతో ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ నిజమైన గొప్ప దేశభక్తుడని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్సంగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమించి దేశ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశం కోసం అసమాన త్యాగాలు చేసిన భగత్ సింగ్ ఆశయాలను విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని సామ్రాజ్యావాదులు, కార్పొరేట్ సంస్థల నుండి రక్షించాలని కోరారు. భారత దేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను భగత్ సింగ్ కు ప్రదానం చేయడం ద్వారా భగత్ సింగ్ దేశానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించాలని లక్ష్మణ్ రావు భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.సుదర్శన్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గౌట్ గణేష్, దత్తు పటేల్, దత్తాత్రేయ, మన్ను సింగ్, నన్ను సింగ్, దత్తా దాపురంగ్, గురు దయాల్ సింగ్, మహేష్ గౌడ్, అనిల్ కుమార్, విజయ్ గోవింద్ సింగ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి ప్రశంసనీయం

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్



హైదరాబాద్, సెప్టెంబర్ 28: అంబర్ పేట నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని టీపీసీసీ అధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ ఆలంఖాన్ అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పటి సీఎంగా కేసీఆర్ ఏ ఒక్కనాడు కూడా అంబర్ పేట నియోజకవర్గాన్ని సందర్శించలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఐదు, ఆరు సార్లు అంబర్ పేట నియోజకర్గంలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి పది కోట్ల నిధులతో బతుకమ్మ కుంట నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాకు గురైన బతుకమ్మ కుంట చెరువును హైడ్రా ద్వారా పునర్నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంబర్ పేట నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని అన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన చింతల్ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ సభ్యులు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన అసోసియేషన్ సభ్యులను అభినంది.. అసోసియేషన్ అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణారెడ్డి జనరల్ సెక్రెటరీ రామకృష్ణ కోశాధికారి సత్తయ్య గౌడ్ వైస్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి కమిటీ మెంబర్స్ బాలకృష్ణారెడ్డి శ్రీరామ్ మూర్తి శ్రీకాంత్ రెడ్డి రాఘవేందర్ గౌడ్ పరమేష్ పురుషోత్తం రెడ్డి దేవేందర్ రెడ్డి రాజ్ కుమార్ సదానంద్ బండి శ్రీనివాస్ పాటు తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జగద్గిరిగుట్ట అస్ బేస్టాస్ కాలనీలో విజయదశమి ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కూకట్పల్లి జగద్గిరిగుట్ట అస్ బేస్టాస్ కాలనీ లో విజయదశమి ఉత్సవాలు జరిగాయి ,, రాబోయే విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న శుభ తరుణంలో చేసుకున్న ఆర్ఎస్ఎస్ సభ్యులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చంద్రభూషణ్ రావు హనుమంతరావు రవి కిరణ్, కౌశిక్, అనూప్ శ్రీరామ్, రామాంజనేయులు బాల్రాజ్, రమేష్ వాసాల, లక్ష్మణ్ రవి వల్లూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రామేశ్వరం బండ శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహా చండీ హెూమం

**రామేశ్వరంబండలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు శ్రీ దుర్గా మాత, శ్రీ మహాచండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద గ్రామస్తులతో కలిసి చండీ హెూమం నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి మాట్లాడుతూ... విజయదశమి పండగను పురస్కరించుకొని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజువారీగా శ్రీ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ ఉప సర్పంచ్ నాగేష్, ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివశంకర్, లక్ష్మారెడ్డి, పాండు, దానయ్య, రమేష్, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి జీవన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.




## బిహెచ్ఎల్‌లో ఓనం ఉత్సవాలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గంలోని బిహెచ్ఎల్ అయ్యప్ప దేవాలయం ఆవరణలో, కేరళ సంబంధిత నాయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఓనం మహెూత్సవం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. నాయర్ అసోసియేషన్ ప్రతినిధులు పృథ్వీరాజ్ ని శాలువా మరియు మోమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓనం పండుగ కేవలం కేరళ ప్రజలకు మాత్రమే కాకుండా, మన దేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక అని, పండుగలు ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, సహకార భావాలను పెంచుతాయని, మనం ఎక్కడి నుంచో వచ్చినా, ఏ భాష మాట్లాడినా, పండుగలే మనందరినీ కలుపుతాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, ఓనసద్య (విందు భోజనం) తో వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు మిర్యాల రాఘవరావు, నాయర్ అసోసియేషన్ సభ్యులు, కేరళ రాష్ట్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గురుకులాలకు నిత్యవసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు

**- మాజీ మంత్రి హరీష్ రావు**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- నెలల తరబడి బిల్లులు పెండింగ్ పెడితే, గురుకులకు ఆహార పదార్థాలు ఎలా సప్లై చేస్తారు? పిల్లలకు నాణ్యమైన భోజన ఎలా అందిస్తారు? కల్తీ ఆహారంతో గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలై ప్రాణాలు వదులుతుంటే..ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయమన్నారు. గురుకుల విద్యార్థులు పస్తులు ఉండకూడదన్న బాధ్యతతో కాంట్రాక్టర్లు అప్పులు తీసుకొచ్చి మరీ భోజనాలు పెడుతున్నారన్నారు. ఆ అప్పులు క్రమంగా పెరిగి, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయి. సుమారు 5000 మంది సరఫరాదారులకు బతుకమ్మ, దీపావళి పండగ సంబరం లేకుండా చేయడం దుర్మార్గమన్నారు.అధికారులను కలిసి బిల్లులు చెల్లించాలని గోడు వెళ్లబోసుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కదలిక లేదన్నారు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి 6 నెలలుగా ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, గురుకుల పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా గ్రూప్ వన్ పరీక్షలను భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

## టిపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి. సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం జరిగిందే నీళ్లు నిధులు నియామకాల కోసం. అలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన రాష్ట్రంలో పది ఏండ్లు విచ్చలవిడి అధికారం అనుభవించి కేవలం తన కుటుంబం, తన వర్గం కోసం నీళ్ల దోపిడీ, నిధుల దోపిడీ, నియామకాల దోపిడీ చేసి ఇతరులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా జీవితాలు ప్రాణాలతో ఆటలు ఆడి వందలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకున్న పాపిష్టి కేసీఆర్ పాలన నుండి విముక్తి ఇప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కళలను సాకారం చేస్తూ తెలంగాణ చరిత్రలో తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేసింది. దానికి ప్రత్యక్ష నిదర్శనం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి నగర్లోని పూజారి లింగయ్య యాదవ్ పుత్రిక కుమారి శ్రావణి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ 2 కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులు ప్రజలతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలియజేస్తూ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయంతో పాటు విద్యా, వైద్యం అలాగే ఉద్యోగ అవకాశాలు కలిపిస్తూ సామాజిక ఆర్థిక ఆరోగ్య భద్రతకు సముచిత స్థానం కలిపిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మైనారిటీ సెల్ నాయకుడు బాకీ పాల్గొన్నారు.



## తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక.. తీరొక్క పూలతో బతుకమ్మ పండుగ సంబరాలు: మాగంటి సునీత

జూబ్లీహిల్స్ 28 సెప్టెంబర్ (వాయిస్ టుడే.): వెంగల్ రావు నగర్ డివిజన్ లో కోర్పొరేటర్ దే దీప్య రావు ఆధ్వర్యంలో ఆదివారం రోజు బతుకమ్మ పండుగ సంబరాలు వ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బి ఆర్ ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత... మాజీ ఎమ్మెల్లే విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఆమె అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అని ఆమె కొనియాడారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుప వచ్చన్నారు. భావి తరాలకు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళా ఉద్యోగులు కలిసి బతుకమ్మ ఆడి,పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రంలో టిఆర్ఎస్ సీనియర్ లీడర్ సోహెల్. బి ఆర్ ఎస్ నాయకులు పాల్గున్నారు.




**సికింద్రాబాద్ బౌద్ధ నగర్ డివిజన్‌లోని సంజయ్ గాంధీ నగర్‌లో జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గ భవాని విగ్రహ మండపం ఎదుట ఆదివారం చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.**



## లాలాపేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు....

**హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దంపతులు**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆయన సతీమణి కావ్య కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో అంటూ పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలంతా పాటలు పాడుతూ ఆడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రెసిడెంట్ అనిత, జనరల్ సెక్రటరీ అనూష, సరోజ, స్వరూప గౌడ్, శారద మల్లేష్ కళావతి , నాయకులు సారంగపాణి, కృష్ణమూర్తి బండ చంద్ర రెడ్డి ,వెంకటేష్ గౌడ్, రవి ప్రసాద్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రభు గుప్తా, కనకట్ల హరి,వీరన్న, బిక్షపతి, శ్రీనివాస చారి, గణేష్, వేణు, కృష్ణమూర్తి ముదిరాజ్, ప్రమోదు, మల్లేష్, తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, మహిళ మోర్చా తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ సత్యవతి పాల్గొన్నారు.



**ముషీరాబాద్, గాంధీనగర్ డివిజన్లో వివేక్ నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ముఠా జయసింహ డివిజన్ అధ్యక్షుడు ఎం రాకేష్ కుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ పద్మ దంపతులు, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ చారి, కరిక కిరణ్ కుమార్, రామకృష్ణ ముదిరాజ్, ఆనంద్, సోను, విజయ్,మురారి తదితరులు పాల్గొన్నారు.**

## ఎన్జీవోస్ స్టాప్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ యూసుఫ్ పాషా



సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఎన్జీవో స్టాఫ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మహమ్మదీసు పాషా ఎన్నికయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఓటు వేసిన వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగుల హక్కులు కాపాడుతానని హామీ ఇచ్చారు. అధ్యక్షుడుగా గెలిచిన ఖధీర్ ఖాన్, జనరల్ సెక్రెటరీగా వెంకటేష్ ప్యానల్ తో కలిసి ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖదీర్ ఖాన్, వెంకటేష్ ప్యానెల్ ను అభినందించారు.

# దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, శీతల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశాన్ని శాస్త్రీయ దృక్పథం లేకుండా అంద విశ్వాసాలతో తయారు చేస్తున్నారు

## దేశ వ్యవస్థాపక సూత్రాలను బిజెపి దెబ్బతీసింది....

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్....



సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశాన్ని శాస్త్రీయ దృక్పథం లేకుండా పూర్తిగా అంద విశ్వాసాలతో తయారు చేస్తున్నారనీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక నిర్దిష్ట మతానికి మద్దతు ఇవ్వడం ద్వారా, మత తత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశ వ్యవస్థాపక సూత్రాలనే దెబ్బతీస్తోందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్, బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ స్టేట్ డెమోక్రటిక్ ఫోరం,జాగో నవ తెలంగాణ ఆధ్వర్యంలో చైర్మన్ జస్టిస్ బి.చంద్ర కుమార్ అధ్యక్షతన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి, ఎన్నికల కమిషన్ న్యాయవ్యవస్థ స్వతంత్రను కాపాడాలి అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సుప్రింకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సిపిఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేనీ సాంబ శివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మీద ప్రజల ప్రాథమిక హక్కులను రాజ్యాంగ విలువలను రాజ్యాంగ మూల సూత్రాలను రక్షించే బాధ్యత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ ను స్వయంగా జారీ చేసిన ఓటర్ కార్డును పరిగణలోకి తీసుకోకుండా ప్రజల దగ్గర లేని 11 రకాల పత్రాలు ఉంటేనే ఓటుకు అర్హులుగా పరిగణిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు ఆధార్ ను పరిగణలోకి తీసుకొని ఓటర్ జాబితా తయారు చేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ను ఆదేశించిందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయవలసిన ప్రత్యేక ఆలోచన వెనుక ఉన్న శక్తులు ఎవరు అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రజలు లేవనెత్తిన అభ్యంతరాలకు వివరణ ఇవ్వకుండా ఎదురు దాడి చేయడం ఎన్నికల కమిషన్, బిజెపి కి బీటీంగా మారిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడి, ఐటీ, సిబిఐ, స్వతంత్రంగా పనిచేయాల్సిన సంస్థలను దేశంలో ప్రతిపక్షాలను అణచివేయడానికి తమ జేబు సంస్థలుగా వాడుకుంటుందన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న ఉద్యమకారులను ఉప చట్టం ద్వారా అణిచివేయడం నియంతృత్వంలో భాగమై దేశంలో తీవ్ర సంక్షోభం ఏర్పడిందన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియమకాలు లేవన్నారు. జడ్జీలు స్వతంత్రంగా లేరన్న భావన కలుగుతుందన్నారు. అందుకు రిటర్మెంట్ తర్వాత పదవులు కట్టబెట్టడమే నిదర్శనం అన్నారు. అందుకు అనుగుణంగా జ్యుడీషియల్ అపాయింట్మెంట్ కమిషన్ తీసుకురావాలన్నారు. బ్యాంకింగ్ సిస్టం లో మార్పు లతో పాటుగా పారదర్శకత పెరగాలన్నారు.

ప్రజాస్వామ్యంపై పెరుగుతున్న ముప్పు లు, న్యాయవ్యవస్థ, స్వాతంత్రం, ఎన్నికల కమిషన్ పాత్ర, ప్రజా హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలందరూ గొంతెత్తి సత్యాన్ని ప్రచారం చేయాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని ప్రజాస్వామ్య శక్తులు, రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు కలిసి మతోన్మాదశక్తులను, దోపిడీదారుల పాలన వ్యవస్థకు ఐక్యతతో కలిసి పోరాడినప్పుడే మతోన్మాద శక్తులను ఎదుర్కోగలుగుతారన్నారు. నోట్ల రద్దు, లాక్ డౌన్ తో ఆదాని, అంబానీ లకే లబ్ధి చేకూర్చాయి తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. స్పెషల్ ఇంటెన్షియల్ రివిజన్ ను వెంటనే ఉపసంహరించుకొని స్వేచ్ఛగా న్యాయంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు ముందుకు రావాలన్నారు. ప్రజాస్వామిక అవినీతి కర విధానాలను ప్రజలు తిరస్కరించవలసిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలలో న్యాయవ్యవస్థ, ఎగ్జిక్యూటివ్, శాసన వ్యవస్థ ఈ మూడు ఇండిపెండెంట్ గా ఉండాల్సిన పరిస్థితుల్లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఆక్రమణ దాడి చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఇందులో భాగంగానే బీహార్ లో జరుగుతున్న ఓటు చోరీ లాంటి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. చీఫ్ జస్టిస్ ను తీసివేసి కేంద్ర మంత్రి నే పెట్టుకోవడం జరిగిందన్నారు. ఆపరేషన్ కదా పేరుతో ప్రశ్నించే గొంతుకలను అనచివేసే ధోరణి కొనసాగుతుందన్నారు. ఇలాంటి స్థితిలో ప్రజాస్వామ్యానికి అనుగుణంగా అన్ని వర్గాలు అందరూ కలిసి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు , ఉద్యమాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ దేశ పరిరక్షణలో కమ్యూనిస్టు పార్టీ తరఫున తమ ముందు ఉంటామని తెలిపారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగ సంస్థల అన్ని కూడా నిర్వీర్యం చేస్తుందన్నారు.హిందుత్వ ఏజెండాలో భాగంగా ఆర్ఎస్ఎస్ ఏ జెండా ను అమలు చేయడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరుపట్ల అనేక అంశాల్లో ప్రజాస్వామ్యాన్ని కాలరాయబడుతుందన్నారు. లౌకికత్వం దెబ్బతిన బోతుందన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ధోరణి అమలు జరుగుతుందన్నారు. ఆ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ కూడా ప్రజల యొక్క ఓటును, తనకు నచ్చినట్టువంటి వాళ్లకు నచ్చిన పార్టీలకు,అభ్యర్థులకు ఎన్నుకునే విధంగా, బిజెపికి ఆర్ఎస్ఎస్ కు వ్యతిరేకంగా ఉండే ముస్లిం అయినా క్రిస్టియన్లులైనా, దళితులైన మరి ఎవరైనా సరే వారికి ఓటు హక్కు ఉండదు అనే విధంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గ్రహించాలన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు, నిరుద్యోగ సమస్య ఉపాధి కూలీల పట్ల కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కుల్ని, లౌకికత్వాన్ని కాపాడుకునే విధానంలో అణిచివేత, దోపిడి, మతోన్మాద విధానాలకు, సామాజిక ,ఆర్థిక వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓట్ నీడ్ గ్యారెంటీ ఆర్గనైజేషన్ నాయకురాలు సోగరా బేగం, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ దిడ్డి సుధాకర్, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కంది మల్ల ప్రతాప్ రెడ్డి, పలు పార్టీల, ప్రజాసంఘాల నాయకులు, వక్తలు హాజరై ప్రజా హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై మాట్లాడారు. టీఎస్ డీఎఫ్ నాయకులు ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లేని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు రంగారావు, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలపతిరావు, ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి గాదిగోని రవి, సిపిఐ ఎం ఎల్ ప్రసాద్ అన్న, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు రమేష్ రాజా, ఇండియన్ నేషనల్ లిస్ట్ మూవ్మెంట్ కృష్ణ ప్రసాద్, ఆర్ఎస్పి జానకి రాములు, ఎస్ యు సి ఐ సి రాష్ట్ర కార్యదర్శి మురహరి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్, జలసాధన కమిటీ నాయకులు నయనాల గోవర్ధన్, రైతు కూలి సంఘం నాయకులు వెల్దుర్తి సదానందం, జాగో నవతెలంగాణ నాయకులు ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, మూమెంట్ పీస్ అండ్ జస్టిస్ నాయకులు అబ్దుల్ అజీజ్, శాంతి చర్చల కమిటీ దుర్గాప్రసాద్, ఉమెన్ రైట్స్ ఫోరం నాయకులు జీవన్ కుమార్, తెలంగాణ మైనారిటీస్ అండ్ వర్క్ ప్రొటెక్షన్ సెల్ నాయకులు అబ్దుల్ హక్ ఖమార్, సెక్యులర్ డెమొక్రటిక్ ఫోరం నాయకులు మునిరుద్దీన్, అడ్వకేట్ పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు కుటుంబ సభ్యులతో కలిసి కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, మనవళ్లు సనవ్, సౌరవ్ తదితరులతో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించారు.దసరా శరన్నవ రాత్రోత్సవాల సందర్భంగా ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రాత్రి విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు, వారి కూతురు గంగాభవాని, మనవళ్లు సనవ్, సౌరవ్ తదితరులకు ఆలయ కమిటీ ఛైర్మన్, ప్రధాన అర్చకులు సాదర స్వాగతం పలికారు.వారు గర్భాలయాన్ని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు ఎంపీ రవిచంద్రను కండువాతో సత్కరించి,ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు పలికారు,శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.ఎంపీ రవిచంద్ర కొత్తగా నియమితులైన ఆలయ కమిటీ ఛైర్మన్ ను శాలువాతో సత్కరించారు.ఎంపీ వద్దిరాజుతో పాటు బీఆర్ఎస్ నాయకులు జెన్నాయికోడే జగన్మోహన్, జెన్నాయికోడే చంద్రశేఖర్ తదితరులు కనకదుర్గమ్మను దర్శించుకున్నారు,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కొత్త జంటకు ఎంపీ వద్దిరాజు దంపతుల ఆశీర్వాదం



ఖమ్మం జిల్లా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ కుమారి దంపతుల ప్రథమ పుత్రుడు ఆకుతోట అన్వేశ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. మేడ్చల్ జిల్లా వాసి ఎద్దుల సునీల్‌రెడ్డి, భారతిరెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక విదితారెడ్డితో మియాపూర్‌లోని సునీల్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ నిశ్చితార్థానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాదుల సారంగపాణితో పాటు ఇరు కుటుంబాల సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మున్నూరు కాపులకు అవకాశం ఇవ్వాలి

### తెలంగాణ మున్నూరు కాపు సంఘం



రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులకు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు తప్పనిసరిగా టికెట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర కాపు జె ఎ సి లు డిమాండ్ చేశారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, జె ఎ సి నేత చందు జనార్ధన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతీ క్యాబినెట్ లో మున్నూరు కాపు మంత్రి ఒక్కరైనా ఉండేవారని, ఈ ప్రభుత్వంలో అది కొరవడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులను దూరం చేసుకోలేదని చెప్పడానికి కనీసం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఐనా మున్నూరు కాపు కులస్తుడికే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన హైదరాబాదును మేయర్‌గా అందంగా తీర్చిదిద్దారని, పార్టీ తరపున టికెట్ కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## అలరించిన E3 ఈవెంట్ దాండియా నైట్ నృత్యాలు



హైదరాబాద్ :సెప్టెంబర్ 28బీ( వాయిస్ టూ డే): నవరాత్రి దాండియా మహోత్సవ్ ను పురస్కరించుకొని E3 ఈవెంట్ ఆర్గనైజర్ ఓం దేవిరెడ్డి ఆధ్వర్యంలో అంబర్‌పేట్‌లో నిర్వహించిన దాండియా నైట్ విశేషంగాఆకట్టుకుంది. ఈ వేడుకలో మహిళలు పాల్గొని దాండియా ఆడారు. ఈ దాండియా మహోత్సవలో పలు రకాల దాండియా పాటల పై నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి. పద్మ వెంకటరెడ్డి, మాజి కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఖదీర్ ఖాన్, వెంకటేష్ ప్యానెల్ విజయం

సికింద్రాబాద్ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఖదీర్ ఖాన్, వెంకటేష్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. అడ్మిన్ బిల్డింగ్ లో జరిగిన లెక్కింపు అనంతరం ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖదీర్ ఖాన్, వెంకటేష్ ప్యానెల్ విజయోత్సవ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఖదీర్ ఖాన్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. హెల్త్ కార్డ్స్ సిపిఎస్ ఓపిఎస్ పెన్షన్ సమస్య పరిష్కరించడమే ముఖ్య అంశంగా పేర్కొన్నారు.గెలిచిన వారిలో కబీర్ ఖాన్, వెంకటేష్ తో పాటు ప్యానల్ సభ్యులు సుధీర్ కుమార్, మల్లేష్, నరసింహ, వసీం హైమద్, సుధాకర్, నర్సింగరావు గెలిచారు.



## ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికల్లో నాగరాజారావు, అక్బర్ బేగ్ ప్యానెల్ ఘనవిజయం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికల్లో నాగరాజారావు, అక్బర్ బేగ్ ప్యానెల్ క్లీన్ స్వీప్ చేసింది. ప్యానల్ సభ్యులు 9 మంది ఘనవిజయం సాధించడంతో ఓయూలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అధ్యక్షుడిగా నాగరాజారావు జనరల్ సెక్రెటరీగా అక్బర్ బెగ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అబ్దుల్ జలీల్, రామాంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బిక్షపతి, సెక్రటరీలు ఇక్బాల్ హుస్సేన్ మహేశ్వర్, రాకేష్, కోశాధికారిగా మల్లేష్ గెలుపొందారు. దీంతో నాగరాజారావు, అక్బర్ బేగ్ ప్యానెల్ మొత్తం సభ్యులు గెలిచారు. తమను గెలిపించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.



## యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

నాచారం (వాయిస్ టుడే):యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతిరోజు అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని వేడుకున్నారు చల్లగా చూడాలని అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతిరోజు ఉదయం కుంకుమార్చన తో ప్రారంభమై వివిధ రకాల నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తార్నాక చింతల్ బస్తి మహిళలు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని పూజించారు. ఈ కార్యక్రమంలో తుంగ లక్ష్మణ్, హరిబాబు, శాంతి, మనోహర్, చిన్న నాని, భాస్కర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు..




## హనుమకొండలో ప్రపంచ రేబిస్ దినోత్సవ వేడుకలు

**పశుప్రేమపై అవగాహన నిర్వహించడం అభినందనీయం**

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, వాయిస్ టుడే: రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం లభిస్తుందని వరంగల్ పశ్చిమనియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ పర్యవేక్షణలో బాలసముద్రంలోని పెట్ పార్క్ లో డాగ్స్ బ్రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ రేబిస్ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హాజరై రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో పశుప్రేమ మరియు పశు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రేస్ పార్టీ నాయకులు,అధికారులు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## మెడికల్ సీటు సాధించిన లోకేష్‌కు ఆర్థిక సహాయం

తొర్రూరు, సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు లోకేష్ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంచిర్యాలలో అడ్మిషన్ పొందడంతో ఆదివారం విద్యార్థి తన పేరెంట్స్ తో కలిసి తాను 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు వెళ్ళి యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను కలిసి కృతజ్ఞతలు తెలిపి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి లోకేష్ ను అభినందించి శాలువాతో సత్కరించి,ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి కూడా పట్టణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులకంటే ఉత్తమ విద్యార్థులను తయారు చెయ్యడమే మా లక్ష్యమని, ఈ సారి ముగ్గురు విద్యార్థులు మా పాఠశాల నుండి మెడిసిన్ సాధించారని అన్నారు. మా పాఠశాల నుండి ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళే పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతి సంవత్సరం పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు ఆహ్వానించి వారిద్వారా ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కలగజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి,సంపత్ కుమార్,ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు ఓంప్రకాష్, మురళీకృష్ణ, భాస్కర్, సూర్య,విద్యార్థి తండ్రి యాకన్న, గ్రామస్థులు మహేందర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## దసరా మరునాడు నిరుపేదల గృహప్రవేశాలు

**ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆహ్వానం**

**ఇండ్ల పోరాటానికి ఎస్ఎఫ్ఐ జిల్లాకమిటీ మద్దతు**

తొర్రూరు, సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద పది రోజులుగా మహిళలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులకు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న తీరును భరించలేక విజయదశమి మరుసటి రోజు ఇండ్లు లేని నిరుపేద మహిళల లబ్ధిదారులతో గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద 10 వరోజు నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంఘీభావం ప్రకటించారు. అనంతరం పట్టణ కార్యదర్శి కొమనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు తో కలిసి మాట్లాడుతూ పది రోజులుగా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న మహిళల పట్ల ప్రజా ప్రతినిధులు అధికారులకు ఇంత నిర్లక్ష్య వైఖరి తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ పండుగ బతుకమ్మ అంటేనే తెలంగాణ అలాంటి పండుగను కూడా మహిళలు వదిలేసి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన తెలుపుతుంటే అధికారుల సైతం నిమ్మకు నీరత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. విజయదశమి వెళ్లిన తెల్లారి ఇల్లు లేని నిరుపేదలతో కలిసి డబుల్ బెడ్ రూమ్ లో గృహప్రవేశాలు నిర్వహిస్తున్నామని ఈ గృహప్రవేశ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇదే మా ఆహ్వాన పత్రికగా భావించి విజయదశమి మరుసటి రోజు మా గృహప్రవేశానికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు డోనుక దర్గయ్య, కొండ రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.కె అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు శోభ, ధర్మన్న, వరలక్ష్మి, సాయిలు, షమీనా, అమీనా, అరుణ, రేణుక, శ్రీలత, భవాని, మమత, రాములమ్మ, శ్రీను, అఖిల్, సంధ్య, రవి తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

**తెలంగాణ వీరమూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**సామాజిక న్యాయం, స్వాభిమానం, సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు భూమి పూజ కార్యక్రమం ఎమ్మెల్యే నాగరాజు**

హనుమకొండ, వాయిస్ టుడే: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గర్వకారణమైన వీరమూర్తి అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గోపాల్ పూర్ కల్లుమండవా జంక్షన్ వద్ద ఆదివారం సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు కోసం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, స్వాభిమానం, సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు. ఆయన అడుగుజాడల్లో నడిచి మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అన్నారు. గోపాల్ పూర్ కల్లుమండవా జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. యువతరం ఆయన ఆలోచనలతో ముందుకు సాగితేనే నిజమైన గౌరవం చూపినట్టవుతుందని ఎమ్మెల్యే కే.ఆర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఈ విగ్రహ నిర్మాణం చేపడుతున్నామని.. విగ్రహం చుట్టుపక్కల అందమైన పార్క్, సౌకర్యాలతో కలిపి అభివృద్ధి చేస్తామని చెప్పారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో సమాజంలో సమానత్వం, ఐక్యత, సాహసస్ఫూర్తి పెంపొందేలా కృషి చేస్తాం" అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు సేవ చేయడం, సామాజిక న్యాయం కోసం నిలబడడం అనే పాపన్న మార్గంలోనే మనం నడవాలన్నారు. ఈ విగ్రహం మనకు ఎప్పటికీ స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి అడుగులోను ప్రజలతో పాటు ఉంటానని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ సిరంగి సునీల్, జక్కుల రజిత స్థానిక డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, గడ్డం శివరాం ప్రసాద్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి, స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు చింత రమేష్, కాంగ్రేస్ పార్టీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామ చెరువు వద్ద నూతనంగా ప్రతిష్ఠించిన బతుకమ్మ విగ్రహాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఆవిష్కరించారు. రంగు రంగు పూలతో పేర్చిన బతుకమ్మ ను ఎమ్మెల్యే ఎత్తుకొని మహిళా మణులతో కలిసి సరదాగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో 44వ డివిజన్ అధ్యక్షుడు రాజరాపు స్వామి, జక్కుల సదానందం తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్‌పై పోరాడుదాం

తొర్రూరు , సెప్టెంబర్ 28 వాయిస్ టుడే : భారతదేశ దాస్య శృంకళాలు కలాలను తెంచటానికి ప్రాణాలు అర్పించిన షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదామని ప్రగతిశీల యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంధాల రంగయ్య అన్నారు. విప్లవ వీరుడు భగత సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఆదివారం తొర్రూర్ బస్టాండ్ ఎదురుగా భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ భారతదేశంలో యువతరం డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థాల సేవిస్తూ దారి తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తే వాటిని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. యువతరంలో రోజురోజుకు అడుగంటుతున్న సామాజిక స్పృహ సామాజిక చైతన్యాన్ని పెంపొడిచే బృహత్తరమైన కృషి ప్రతి ఒక్కరు సాగించాలని అన్నారు. రేపటి భవిష్యత్ తరానికి అనేక సామాజిక రుగ్మతలు వెంటాడుతున్నాయని వాటిపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పంజాబ్ లో జన్మించిన భగత్ సింగ్ వలస పాలకులైన ఆంగ్లేయులపై విప్లవ దృఢదీక్షతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యువతరాన్ని కూడగట్టి చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఆయన స్ఫూర్తి నేటి యువత మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ జిల్లా నాయకులు ధరావత్ సంతోష్, మురళి , వెంకన్న ,సాగర్ , కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా గోవర్ధన్

- ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్
- ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల డీలర్లు
- నూతన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన మండల డీలర్లు



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 28 : వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా గజ్జి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం వరంగల్ నగరంలోని కొత్తవాడ విన్నర్ వీల్ క్లబ్లో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 85 మంది రేషన్ డీలర్ల గాను 67 మంది హాజరైనట్లు సంఘం ఎన్నికల నిర్వహకులు తెలిపారు.పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జి గోవర్ధన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అందరం సమిష్టిగా ఉండి రేషన్ డీలర్ల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అందరూ ఐకమత్యంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష కార్యదర్శులను డీలర్లు అందరూ సన్మానించు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి చెట్టిపల్లి దామోదర్, కిలా వరంగల్ మండలము అధ్యక్షులు కార్యదర్శి మందా భారతీ రామచందర్, మంద వాని మహేందర్, మరియు గుడిబోయిన గోపాలరావు, మాడిశెట్టి కొమురయ్య , బండి లక్ష్మణ్ , బసవరాజు సాంబయ్య, లెక్కర్స్ రాజకుమార్, షబ్బీర్, భద్రయ్య, బసవరాజు రమేషు, ఏకదర్శిని ,,మంద శీను, లయన్స్ అప్ప రాజు, చంద్రమోహన్ ,సత్యనారాయణ, పుల్ల కుమార్, సాగర్ ధర్మారావు లలిత్ ఆనంద్ రావు సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీరు తప్పిన దారి...

**సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు..**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు, రైతులు.....**

**రాత్రి వేళ అక్రమ ఇసుకకు సక్రమ దారి.....**







దంతాలపల్లి,సెప్టెంబర్28(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక దంతాలపల్లి నుండి కొమ్ములవంచ వయా నర్సిహుంల పేట రోడ్ ను గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సమక్షంలో రోడ్ కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేశారు.ఇంకా కొంత మేర అంటే సుమారు ఒక కిలో మీటర్ నర పని అగగా ఒక సంవత్సరం తర్వాత కొత్తగా పనిచేపట్టిన కాంట్రాక్టర్ కంకర పోసి వదిలి వేశాడు.ఇప్పటికి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేకుండా పోయింది.సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోక పోవడం వలన దారి గుండా వెళ్లే ప్రయాణికులు, ప్రజలు ముఖ్యంగారైతులు అయితే చాలా ఇబ్బంది గురవుతున్నారు.ఇక రాత్రి అయితే అక్రమంగా సాగె ఇసుక రవాణాకు సక్రమైన రహదారి గా ఈ దారి ఏర్పడ్డది.ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు ఇసుక ట్రాక్టర్ లు,కర్ర లోడ్ ట్రాక్టర్ లు అధికంగా తిరగడం వలన దారి పొడవునా అధికంగా గుంతలు ఏర్పడి దారి అంత బురద ఐ రాకపోకలకు ప్రజలు,రైతులు,ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి రోడ్ పని పునర్నిర్మాణ పనులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు, ప్రయాణికులు, రైతులు కోరుకుంటున్నారు.ముఖ్య విషయం ఏమిటంటే బతుకమ్మ పండుగ అడుకోవాలంటే ఈ దారి వెంటనే ఆడపడుచులు రావలిసి ఉంది కాబట్టి ఆ దారి వెంట రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.

# దేశభక్తి, హిందూ సంఘటనతోనే దేశ రక్షణ సాధ్యం

**దేశంలో దైవ భక్తికి కొరత లేదు..**
**దేశభక్తి అవసరం...**

**సమాజ సర్వాంగీణ వికాసమే**
**ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం...**

**శత జయంతి ఉత్సవాలు, పథసంచలనం లో ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్ఘాటన**



రాయికల్( వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ నగర శాఖ, మహితాపూర్, భూపతిపూర్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. విశేషంగా మహితాపూర్ 145 మంది గణవేషధారి స్వయం సేవకులతో గ్రామ వీదుల్లో పథసంచలనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ లో ప్రాంత సహవ్యవస్థా ప్రముఖ్ ఘంటా తిర్మల్ జీ, మహితాపూర్ లో జిల్లా కార్యవాహ్ గొల్కొండ నాగరాజు, భూపతిపూర్ లో గుంటుకుల రమేష్ లు మాట్లాడుతూ దేశభక్తి హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం అవుతుందని, దేశంలో ప్రస్తుతం దైవ భక్తికి కొరత లేదని, దేశాన్ని కాపాడుకోవాలంటే దేశభక్తి అవసరమని అన్నారు. హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. నేడు దేశంలో జరుగుచున్న లవ్ జిహాద్ లోనుండి మన ఆడపడుచులను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, అనాదిగా వస్తున్న మన కట్టు బొట్టు ఆచారా వ్యవహారాలను మన కుటుంబంలో ఆచరిస్తూ ఆచరింప జేయాలని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. రాయికల్ లో 351 మంది, మహితాపూర్ లో 315 మందిలో విశేషంగా మహిళలు 120 మంది, భూపతి పూర్ లో 75 మంది స్వయం సేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో అభివృద్ధి

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ని వేములవాడ భారతీయ జనతా పార్టీ పట్టణం అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో నాంపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ టెంపుల్, నూతన బోర్ వెల్ భూమి పూజ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి.హాజరయ్యారు. సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సారథ్యంలో బోర్ వేయించడం జరిగిందని అన్నారు. జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ రాజకీయం అనేది ఎన్నికల వరకు మాత్రమే ఎన్నికల తదనంతరం అభివృద్ధి లో అన్ని పార్టీల వారి తో కలిసి పనిచేస్తామని అన్నారు.వేములవాడ పట్టణానికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సంటి మహేష్, రేగుల రాజ్ కుమార్, పిన్నింటి హనుమాన్లు,రేగుల సంతోష్ గుడిసె మనోజ్, మెరుగు లక్ష్మన్, మైలారం శ్రీను, చిక్కుడు మల్లేశం, జడల నరసయ్య, చిలువేరి బాబు, లాలా శేఖర్, బాలరాజు, గౌడ సంఘం కుల సభ్యులు, బిజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు నాంపల్లి వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## దేవీ నవరాత్రుల సందర్భంగా దుర్గామాతను దర్శించుకున్న ఏనుగు మనోహర్

వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 28: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలోని శాత్రాజుపల్లి లో దేవీ నవ రాత్రోత్సవాల సందర్భంగా దుర్గా మాతా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం,మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్, బీఆర్ఎస్ రెండవ వార్డ్ అధ్యక్షులు గుడిసె అనిల్, అయిత వెంకన్న, సతీష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వనపర్తి పర్శరాములు,జనార్ధన్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజి రెడ్డి, వికుర్తి సాయి, మహేందర్, సత్తయ్య, మనోజ్,జగదీష్, వెంకటేష్,స్వామిరెడ్డి,బండి అనిల్, ఎల్లయ్య, రామ్, సురేష్, శ్రీనివాస్, సంతోష్ , పాల్గొన్నారు.

## నేటితో అడెల్లిమహా పోచమ్మ జాతర ముగింపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 28 : సారంగాపూర్ మండలంలోని అడెల్లి మహా పోచమ్మ గంగ నీళ్ల జాతర ఘనంగా కొనసాగుతుంది నిన్న ఉదయం ప్రారంభమైన జాతర సాయంత్రానికి దిలార్పూర్ మండలంలోని సాన్వి గ్రామానికి చేరుకొని అమ్మవారి నగల శుద్ధి అనంతరం తిరుగు ప్రయాణం ప్రారంభమైంది ఆయా గ్రామాల భక్తులు అమ్మవారికి మంగళ హారతి తో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకున్నారు అడెల్లి ఆలయం చేరుకుని జాతర ముగింపు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి దిలావర్పూర్ గ్రామస్తులు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం చారిత్రత్మక విజయం

**నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 28: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం ఒక చారిత్రత్మక విజయమని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య సుదీర్ఘ పోరాట కృషి ,అలాగే బీసీ సంఘాల దీర్ఘకాలిక ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిజర్వేషన్లు రాజ్యాంగ, చట్ట, న్యాయ బద్ధమైనవని అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా రిజర్వేషన్లను వ్యతిరేకించే వర్గాలు కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తిగా గౌరవించి, ఈ నిర్ణయానికి మద్దతు ఇవ్వాలని మనవి చేశారు.

## ఆదివాసి తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కురిసెంగ వేణు



రాయికల్( వాయిస్ టుడే): ఆదివాసి తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కురిసెంగ వేణును ఎన్నుకున్నారు ఆదివాసి తోటి జాతి హక్కుల పరిరక్షణకై మరియు ఆచార సాంస్కృతిక సాంప్రదాయాల సంరక్షణకై ఆదివాసి తోటి జాతి మైదాన ప్రాంతపు రాజ్యాంగ పరహక్కులను సాధించే దిశగా ఆదివాసి తోటి జాతి 18 జిల్లాల జాతి బిడ్డలు మమేకమై ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లా వేదికగా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో రాయికల్ గ్రామానికి చెందిన ఆదివాసి తోటి జాతి నాయకులు కురుసంగా వేణు గారికి ఉద్యమానికి తగ్గ గుర్తింపు లభించి యావత్ తోటి జాతి మొత్తం మమేకమై ఏకగ్రీవంగా కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేయడం పట్ల జాతి పై తనకున్న అవగాహన మరియు జాతి బిడ్డల అందరి ఆశీర్వాదం తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆదివాసి తోటి జాతి హక్కులను పరిరక్షిస్తానని మరియు సాధిస్తానని కురిసెంగ వేణు గారు అన్నారు తన ఎంపిక కృషి చేసిన 18 జిల్లాల ప్రతినిధులకు మరియు రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం కమల మనోహర్ గారికి రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.


## తనికెళ్ళ భరణి చేతుల మీదుగా హరికథ మూవీ "రుద్ర వీరభద్ర" పాట విడుదల



మక్తల్ సెప్టెంబర్28 వాయిస్ టుడే ప్రతినిధి : ఐరావత సినీ కలర్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మితమైన హరికథ సినిమాలోని ఒక ముఖ్యమైన పాటని ప్రముఖ తెలుగు నటుడు రచయిత తనికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ సందర్భంగా నవంబర్ 7వ తేదీన హరికథ సినిమా విడుదలవుతుందని ప్రకటించారు. శివుడు మీద ఉన్న ఈ రుద్ర వీరభద్ర పాట చాలా బాగుందని తనికెళ్ల భరణి గారు ప్రశంసించడం జరిగింది. పాట వినాలనుకునే శ్రోతలకు ఐరావత మీడియా యూట్యూబ్ ఛానల్ లో అందుబాటులో ఉంటుందని అన్నారు. మక్తల్ ప్రాంత వాసులతో రూపొందించబడిన హరికథ సినిమా భారీ స్థాయిలో సూపర్ హిట్ అయి, ఈ ప్రాంత వాసులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తనికెళ్ల భరణి ఆకాంక్షించారు. దర్శకుడు అనుదీప్ రెడ్డి తో పాటు నిర్మాతలు రంజిత్ గౌడ్, వివేకానంద ,రాఘవేందర్, కవిత లతో పాటు సమర్పకులు అశోక్ కద్లూరి,రాంపురం వెంకటేశ్వర్ రెడ్డి అందరూ ఈ ప్రాంత వాసు లేనని, చాలా వరకు మక్తల్ నియోజకవర్గం లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్ లలో సినిమా ఆవిష్కరించారని, పూర్తిగా కుటుంబ సభ్యులందరూ కలిసి సినిమాను ఎంజాయ్ చేయవచ్చని, నవంబర్ 7వ తేదీన విడుదలవుతున్న హరికథ సినిమాను ఈ ప్రాంత వాసులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ వీక్షించాలని కోరారు.

## నాడు మొక్క నేడు వృక్షం..

**ఊరు ఊరికో జమ్మిచెట్టు.. గుడి గుడికో జమ్మిచెట్టు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 28 : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన ఊరు ఊరికో జమ్మిచెట్టు గుడి గుడికో జమ్మిచెట్టు కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం 2021లో నాటిన జమ్మి మొక్క నేడు వృక్షంగా అయింది ప్రతి దసరా పండుగ రోజున ఇదే జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి జమ్మి తీసుకువెళ్తున్నారు అందుకు గాను జోగినిపల్లి సంతోష్ కుమార్ కుప్రత్యేకమైనా ధన్యవాదాలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు అనుముల భాస్కర్. ఈ సందర్భంగా అనుముల భాస్కర్ నాటిన వృక్షం పెద్దగా అయినా సందర్భంగా జమ్మి వద్ద ఉండి సంతోషం వ్యక్తం చేసిన అనుముల భాస్కర్

## అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా దసరా పండుగను జరుపుకోవాలి

**దుర్గామాత నిమజ్జనోత్సవంలో డీజెలకు అనుమతి లేదు.**

**చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ.**



చిగురుమామిడి, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): బతుకమ్మ, దసరా పండుగలను మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎస్సై సాయి కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మను చెరువుల్లో నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. దసరా పండుగను అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఐక్యమత్యంతో జరుపుకోవాలని, మద్యం సేవించి గొడవలకు కారణమైతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తారని, మద్యం సేవించి వేడుకల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుర్గామాత నిమజ్జనోత్సవ కార్యక్రమంలో డీజెలకు ఎలాంటి అనుమతి లేదని, యువత దుర్గ మాతను నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారు మండల ప్రజలను కోరారు. నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కేసులు తప్పవని చెప్పారు.

## ఈ ప్రచారం నమ్మొద్దు..... నెంబర్ ప్లేట్ల మార్పుపై కీలక ప్రకటన



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 28 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, వాహనాల నెంబర్ ప్లేట్ల మార్పుపై వాహనదారులు ఆందోళన చెందవద్దని ఒక ప్రకటనలో తెలిపారు. పాత వాహనదారులకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ల (HSRP)లు బిగించేందుకు ఎలాంటి గడువు విధించలేదని స్పష్టం చేశారు. ఈనెల 30వ తేదీలోగా (HSRP) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేకుంటే రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జరిమానా విధిస్తారని ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్ల మార్పు అంశం ఇంకా ప్రభుత్వం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా జిల్లా రవాణా కార్యాలయం అధికారి తెలిపారు.



## దళిత సంఘాల ఆధ్వర్యంలో సంతాప సభ

**మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత వస్త్ర వ్యాపారుల సంఘంలో కాంగ్రెస్ నేత, దళిత నాయకుడు, అంబేద్కర్ నగర్ మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ సంతాప సభ నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నేత, సిరిసిల్ల జిల్లా కోసం పోరాటం చేసిన నేత, నిరుపేదలు, దళితులకు ఎవరికైనా ఆపద ఉంటే ముందుండి నడిపించారు. దేవస్థానాలకు, నిరుపేదలకు, ఎంతో ఆర్థిక సాయం చేసినటువంటి సిరిగిరి రమేష్ మరణం దళిత సంఘాలకు తీరని లోటని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కల రాము, %గూ×ఖీంఖ% జనరల్ సెక్రెటరీ సోమిశెట్టి దశరథం, వేములవాడ మాజీ కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రం, సిరిసిల్ల మాజీ కౌన్సిలర్ రాగుల జగన్, అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకునూరి బాలరాజు, కంసాల మల్లేశం, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 28 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బి.వై నగర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రజా పాలన లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు తీసుకోవడం సంతోషంగా ఉంది. సహకారం చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు గాజుల చందన, గాజుల విద్యాసాగర్, వెల్దండి లచ్చవ్వ, ఉష, కోయిల రేఖ, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 29 సెప్టెంబరు 2025



## భోగభాగ్యాలు కోరుతూ భక్తితో బోనాలు సమర్పణ

రాయికల్,( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వేణు గోపాల స్వామి ఆలయం నుండి దుర్గమ్మ మంటపం వరకు మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా తరలివచ్చారు భోగభాగ్యాలు చేకూరాలని కోరుతూ భక్తి శ్రద్ధలతో బోనాలు అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామపురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించిన భక్తులకూ దేవి నవరాత్రోత్సవాల్లో పాల్గొన్న ప్రజలందరకూ జగన్మాత దుర్గమ్మ శుభాశీస్సులు అందుతాయని తెలిపారు. బోనాల సందర్భంగా చిన్నారులు హంస, హరిప్రియ,భవ్యశ్రీ శాస్త్ర లు దుర్గమ్మ కాళికా వేషధారణలు చేసి భక్తులకు కనువిందు చేశారు ఈ పూజ కార్యక్రమంలో భవానీ దీక్ష స్వాములు కదుర్ల మహేందర్ కదుర్ల రాజం, కదుర్ల రవి, మహిళలు పాల్గొన్నారు.



## హుస్నాబాద్‌లో భవాని మాత భక్తుల అమ్మవారి ఊరేగింపు

### అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని రజిత

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో భవాని మాత భక్తులు పెద్ద ఎత్తున రాష్ట్ర కాంగ్రెస్ మహిళ కార్యదర్శి నాయని రజిత ఆధ్వర్యంలో భవాని మాత అమ్మవారిని స్థానిక కరీంనగర్ రోడ్ జ్యోతినగర్ నుండి మల్లెచెట్టు చౌరస్తా వరకు పల్లకిలో ఊరేగించారు.ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున భవాని మాత మాల ధరించారని, భవాని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించినట్లు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగిని రజిత మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జ్యోతి నగర్ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అసమానతలపై గర్జించిన కవి గుర్రం జాషువా

వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లా: సెప్టెంబర్ 28: సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ధర్మ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా యొక్క 130వ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ... జాషువా ఆయన లేవనెత్తిన కుల మత భేదాలు, సామాజిక అసమానతల జాడ్యం పోలేదు. చాప కింద నీరులా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గుర్రం జాషువా కవిత మార్గం ఆలోచింపచేస్తుంది. "చెప్పులు కుట్టు వాని సేవకు భరతవాని అప్పు పడ్డది సుమీ" అనే వాక్యమే దీనికి నిదర్శనం. వేల సంవత్సరాలుగా ఏమి ఆశించకుండా చెప్పులు కుట్టే మాదిగలకు అగ్రకుల సమాజం అప్పు పడ్డది అన్నాడు. ఇలా సమస్త సబ్బండ శ్రామిక శూద్ర కులాలకు ఈ దేశం అప్పు పడ్డదని గొప్ప ఆర్థిక సూత్రాన్ని చెప్పాడు. జాషువా విశ్వ నరుడుగా సమాజంలో ఉన్న అసమానతలపై పోరును నేటికీ కొనసాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్ యూనియన్ జిల్లా బాధ్యులు మల్యాల రామస్వామి, కేసుగాని దేవయ్య, కమలాకర్, అంజన్ బాబు, రంజిత్, సురేష్, రాజయ్య, శేఖర్, విజయ్ మరియు జింక శ్రీధర్, శ్రీనివాస్, మనోజ్ పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోని పుస్తెలతాడు చోరీ



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నారం గ్రామానికి చెందిన తోట మల్లమ్మ అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును రాత్రి నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దొంగ అపహరించుకుపోయిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు. శనివారం రాత్రి ఇంటి ముందుగల రేకుల షెడ్డులో నిద్రిస్తుండగా అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగ వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడు దొంగలించుకు పోయాడు. ఆమె కేకలు వేయడంతో సమీపంలో ఉన్న గ్రామస్తులు చుట్టుపక్కల వెతికిన అట్టి దొంగ జాడ కనిపించలేదు. వెంటనే రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై జి.రాజశేఖర్, సిబ్బంది తో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితురాలితో మాట్లాడి చోరీ జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. దొంగిలించబడిన బంగారు పుస్తెలతాడు 15 గ్రాములు ఉంటుందని, బాధితురాలి కుమారుడు తోట చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.రాజశేఖర్ తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ శిక్షణ - జాతీయశీల రక్షణ

## ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యదర్శి తిప్పరమేని తిరుపతి



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 29 హుస్నాబాద్ ప్రతినిధిబీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (RSS) ఆద్వర్యంలో హుస్నాబాద్ లోని వివిల్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ కారక్రమానికి ముఖ్య అతిధిగా విశాల పరపతి సహకార సంఘం అధ్యక్షలు బాలిశెట్టి శివయ్య పాల్గొన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన తిప్పరవేని తిరుపతి ఆర్ఎస్ఎస్ సిద్దిపేట జిల్లా సహకార్యవాహ మాట్లాడుతూ %=ూా% 1925 లో డా... కేశవరావు బలిరాంపంత్ హెడ్గేవార్ మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో స్థాపించారని, నేటికి 100 సం పూర్ణయ్యామని ఈ సంవత్సరం శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పదపంచలన్ (రూట్ మార్చ్) జనజాగరణ (ఇంటింటి (ప్రచారం) నిర్వహించాలని తెలిపారు. ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ (అధ్యక్షలు) మోహన్ భగవత్ 5 విషయాలలో అవగాహణ కల్పించాలని అవి 1.సమరసత (కులభేదాల నిర్మూలన) 2. స్వదేశీయత (స్వదేశీ వస్తువుల వాడకం) పర్యావరణం (చెట్లు పెంచడం, 3.ప్రకృతి వనరుల రక్షణ, ప్లాస్టిక్ వాడకం నిషేదం) 4.కుటుంబ వ్యవస్థ (కుటుంబ సభ్యుల సమన్వయం),5. పౌరవిధులు (ప్రజలందరు హక్కుల తో పాటు భాద్యతలు గుర్తించటం). ఈ ఐదు అంశాలలో హిందువులను జాగృతం చేయాలని కార్యక్రమాల రూపకల్పన చేశారని తెలిపారు.

హిందువులలో వ్యక్తిగత శీలం పెరిగింది కాని జాతీయ శీలం పెరగ వలసిన అవసరం ఉందన్నారు. భౌతిక సుఖాలకు, పాచ్చాత్వ సంస్కృతికి అలవాటు పడి సంతానం విషయం లో అజాగ్రత్త మన జాతికే ప్రమాదం అని హెచ్చరించారు.దాదాపు ఒక వెయ్యి సంవత్సరాల బానిసత్వం జీవితంలో అలవాటు పడిన హిందువులలో బానిస బావనలు తోలగించి స్వాభిమానం పెంచి పునర్వైభవ స్థితికి రావటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. "సర్వేజనా సుఖినో భవంతు' అని కోరే మన ధర్మం సాటి లేనిది అన్నారు.

ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు చిట్టి దేవేందర్ రెడ్డి, గంగం రాంరెడ్డి, దొడ్డిశ్రీనివాస్, కొత్తపల్లి అశోక్, పోతుగంటి వెంకట రెడ్డి, లక్కి రెడ్డి వీరారెడ్డి, కడవర్తి సత్య నారాయణ,పందిల్ల శంకర్, మల్కిరెడ్డి మోహన్ రెడ్డి ,బత్తుల శంకర్ బాబు,ఎగ్గోజు వెంకటెశ్వర్లు, గారిశెట్టి ప్రకాష్, గుత్తికొండ విద్యాసాగర్, తోటసమ్మయ్య, బోడిగె వెంకటేష్, తగరపు లక్ష్మణ్, రాయికుంట చందు. దేవరాజు, కళ్యాణ్, బొమ్మగాని సతీష్, బొబ్బుల రవిందర్, బ్రహ్మానందరెడ్డి. రాజేంద్రప్రసాద్,పూదరి కిష్టమ్య నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఆషాడపు శ్రీనివాస్, పోలోజు రాజేందర్ తో పాటు 60 మంది కార్య కర్తలు పాల్గొన్నట్లు ఆర్ఎస్ఎస్ పట్టణ ప్రముఖ్ పోల్సాని బాపూరావు తెలిపారు.



## అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 29: బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహించే ఆచారంగా నిలిచిందని జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన వెన్నముద్ద బతుకమ్మ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, పూలతో అలంకరించిన గౌరమ్మకు పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా ఇంటర్మీడియట్ శాఖ విద్యాశాఖ, ఆధ్వర్యంలో ఈ వేడుకలను విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగలో గౌరమ్మకు పూలతో పూజించడం ప్రధాన ప్రత్యేకత అని, ఇతర పండుగల మాదిరి నైవేద్యాలకన్నా పూలనే సమర్పించడం బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపును కల్పిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదని ఆమె అన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే వెన్నముద్ద బతుకమ్మలో చిన్నారులు, మహిళల ఉద్యోగులు పాటలు పాడి, ఆటలాడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో జి ఈ సి ఈ ఓ అన్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ములకలపల్లి ప్రిన్సిపల్ కల్పన, విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది, కస్తూరిబా గాంధీ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 28: దసరా శరన్నవరాత్రి సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ఆలయ మర్యాదలతో పెద్దమ్మతల్లి గుడి అధికారులు స్వాగతం పలికారు. పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, డైరెక్టర్లు చీకటి. కార్తీక్,శనిగారపు.శ్రీనివాసరావు,చెవుగాని.పాపారావు,భుక్యా.గిరిప్రసాద్ లతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరున్న కనకదుర్గమ్మ అమ్మవారిని దసరా శరన్నవరాత్రి సందర్భంగా దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నాగా సీతారాములు అన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని, తండోపతండాలుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం కఠోర దీక్షతో భక్తులు తరలివస్తున్నారని అన్నారు. అమ్మవారి దృష్టిలో అందరూ ఒక్కటేనని చెప్పుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి కోరుకున్నారు. దసరా సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పాలకమండలి, ఆలయ సిబ్బంది, అధికార యంత్రాంగంపై ప్రసంశలు కురిపించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు మంచి ఏర్పాట్లు చేశారని, సామాన్య భక్తులు కూడా అమ్మవారిని సజావుగా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఆయన వెంట ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయప్రకాశ్, రవికాంత్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అశోక్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ఫ్యామిలీడే బతుకమ్మ సంబురాలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 28: ఆదివారం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు ఫ్యామిలి డే బతుకమ్మ ఆటపాట సంబురాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొనారు.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విశిష్ట అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి హాజరు కావడమైనది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఆదేశాల మేరకు ఫ్యామిలీ డే బతుకమ్మ ఆటపాట వేడుకలు నిర్వహించడం జరిగిందని ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారని అన్నారు బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాటలతో వచ్చిన వారు సందడి చేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి.మధురవాణి ఎఐటియూసి బ్రాండ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం(పర్సనల్) జీ.వి.మోహన్ రావు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఇతర ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ ప్రజలు,పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గోన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 2000-2022 ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

హుజూర్ నగర్ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని నాటి వేవేక వర్ధిని జూనియర్ కళాశాల మొదటి బ్యాచ్ స్టూడెంట్స్ ఆదివారం లక్ష్మి నర్సింహా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 2000-2002 లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం సంతోషంగా సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆనాటి అధ్యాపకులను ఆహ్వానిం చి సన్మానిచడం తో పాటు ఒకరినొకరు పలకరించు కొని యోగక్షేమాలు తెలుసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో..... అధ్యాపకులు మంచికంటి సత్యనారాయణ, బెల్లంకొండ ప్రసాద్,, ఆదిమూలం శ్రీనివాస్, రమణారెడ్డి, నాగుల్ మీరా, ఖాసిం, పూర్వ విద్యార్థులు సీఐ సురేష్, చంద్రశేఖర్, డాక్టర్ ఆర్. శ్రీనివాస్, హసన్, సతీష్, , సాయి, కాశి, కల్పనా వసంత, లత, రాధిక, సుమలత కవిత ఇతర విద్యార్థులు పాల్గొన్నారు

## ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

### ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి: కృష్ణానది ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా కృష్ణమ్మ ప్రవహిస్తున్నది ఆదివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 5,88,580,క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 5,45,884,క్యూసె క్కుల నీరు,విడుదల చేస్తున్నారు,ఇందులో 2 గేట్లు 20 అడుగులు,24,గేట్లు15 అడుగుల ఎత్తు విడుదల చేశారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం585.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.7430,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,529,క్యూసెక్కులు,ఎడమ కాల్వ నీటి విడుదలను నిలిపివేశారు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,967,క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 12,00 క్యూసెక్కులు, నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 5,88,580,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

## ఎంపీ వద్దిరాజు విజయవాడలో దసరా మహోత్సవాలకు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, మనవళ్లు సనవ్, సౌరవ్ తదితరులతో కలిసి విజయవాడ గాంధీనగర్ లో దసరా మహోత్సవాలకు హాజరయ్యారు.దసరా పండుగ సందర్భంగా మా ఆర్ట్స్ వ్యవస్థాపకులు చంటి,బాబీలు ప్రతి ఏటా ఈ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ ఆహ్వానం మేరకు గాంధీనగర్ లో నెలకొల్పిన అమ్మ వారి విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు,రాధా-రంగా మిత్రమండలి అధ్యక్షులు చెన్నుపాటి శ్రీనివాస్, సీనియర్ సుంకర సాంబశివరావు,శివాజీ,నరహరిశెట్టి నర్సింహారావు,పోరుమామిళ్ల ఈశ్వర్,ఘంటా సాయి,పోశం కిరణ్ తదితరులతో కొద్దిసేపు సమావేశమై ఇష్టాగోష్టి జరిపారు.





## కుర్రారం చెరువులో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కుర్రారం గ్రామ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత కొన్ని ఏళ్లుగా చెరువు యొక్క మత్తడి కూలిపోవటం తో చెరువులు నిండి నీరు నిల్వలేక ఇబ్బంది జరిగిందని, ఈ నేపథ్యంలో బీర్ల అయిలయ్య సహకారం తో చెరువు అలుగు వద్ద మట్టి తో కట్టను వేయంచారు. దీంతో నీరు బయటకు వెళ్లకుండా చెరువు నిండు కుండాలగా మారి కళకళ లాడుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, రైతుల తో కలిసి బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు.



## సద్దుల బతుకమ్మ పండుగ సోమవారం ఘనంగా జరుపుకోనున్నారు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం, మండలం లో సోమవారం రోజే సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవాలని అర్చకులు నిర్ణయించారు. స్థానిక శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సమావేశమైన అర్చకులు, పుర ప్రముఖులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అర్చకులు శ్రావణ్ కుమార్, వేణు, పారువెల్ల రమేష్, సంతోష్, వల్లకొండ మహేష్, వల్లకొండ రమేష్, గురుమూర్తి, వినయ్, ఆలయ కమిటీ చైర్మన్ లు పల్లా మురళీధర్, అల్లెంకి సత్యనారాయణ, ఓదెల దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ, భక్తులు తుమ్మ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## పండుగ పూట పస్తులేనా..!

సిద్దిపేట, గజ్వేల్ గ్రామీణబీ బతుకమ్మ, దసరా వేడుకలకు 15 రోజుల ముందు నుంచే ఇంటింటా సంబరాలు మొదలవుతాయి. జిల్లాలో మాత్రం వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు, కార్మిక, సిబ్బంది పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో పండుగ పూట పస్తులేనా అంటూ అధికారుల వద్ద ఆవేదన స్వరాన్ని వినిపిస్తున్నారు. జిల్లాలో 508 గ్రామపంచాయతీ, 5 పట్టణాలు ఉన్నాయి. గ్రామాల్లో మల్టీపర్పస్ వర్కర్స్ పాత్ర కీలకం. పారిశుద్ధ్య, నీటి సరఫరా, ఇతరత్రా విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు(ఎంపీడబ్ల్యూ) సకాలంలో వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ పరిధిలోని మెప్మా ఉద్యోగులకు ఎదురుచూపులు తప్పడం లేదు. తక్కువ వేతనంతో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహణ నిధులతో పని చేసే పారిశుద్ధ్య సేవకులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు.

## పదవీ విరమణ.. ఇంటెలిజెన్స్ ఎస్సై హాఫ్ మారథాన్



కామేపల్లి: పదవీ విరమణ సందర్భంగా ఓ ఇంటెలిజెన్స్ ఎస్సై 21 కి.మీ పరుగెత్తారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిపురపు పుల్లయ్య ఇంటెలిజెన్స్ ఎస్సైగా పనిచేస్తున్నారు. అథ్లెటిక్స్, మారథాన్ పరుగుల్లో పాల్గొని 150 పథకాలు పొంది పోలీస్ డిపార్టు మెంట్‌కే స్ఫూర్తిగా నిలిచారు. ఈ నెల 30 ఆయన పదవీకాలం పూర్తి కానుంది. ఈ సందర్భంగా తన స్వగ్రామమైన ముచ్చర్ల గ్రామంలో హాఫ్ మారథాన్ ను ప్రారంభించారు. ఇందులో లయన్స్ క్లబ్ రన్నర్స్‌తో కలిసి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వరకు సుమారు 21 కి.మీ. పరుగెత్తారు. దీంతో పలువురు అధికారులు ఆయనను అభినందించారు.



## చర్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తొలి అడుగు

చర్ల: భద్రాచలం ఏజెన్సీలోని చర్ల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు గత 15 ఏళ్లుగా చేసిన ప్రయత్నానికి తొలి అడుగు పడిందని దేవాదాయ శాఖ స్టాండింగ్ కౌన్సిలర్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది సీవీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. రైస్‌పేటలోని శైలజ విహార్‌లో ఆదివారం స్థానిక ప్రముఖలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదొడుకుల మధ్య డిగ్రీ కళాశాల మంజూరుకు ఉన్నత విద్యాధికారులు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మారుమూల చర్ల మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు అవుతుందన్న పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, వెంకట్రావు, మురళీ, లాలయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చల్లగుల కృష్ణయ్య, నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కమల్ పాషా, సీపీఐ నాయకులు దండు ఆదినారాయణ, యేబు, ఏఐటీయూసీ నాయకుడు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొన్నారు.



## శ్రీ రామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి వారు



మక్తల్ సెప్టెంబర్ 28 వాయిస్ టుడే ప్రతినిధి : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామివారు లో భక్తులకు శ్రీరామ అవతారంలో దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు వంశి జోషి, కౌశిక్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి విచ్చేసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. ఉదయం సూర్య ప్రభ వాహనం, సాయంత్రం చంద్ర వాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వంశీ జోషి , కృష్ణ చారి,డివి చారి, గోవిందరావు, సాగర్, గుర్రాజు రావ్, సాగర్, జగదీష్ చారి, మఠంవాదిరాజ్ ,కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మహాచండీదేవి అలంకరణలో అమ్మవారు

### 18 వార్డులో మహా అన్నదానం



హుజూర్‌నగర్ సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో ఏడవరోజు ఆదివారం కనకదుర్గాదేవి అమ్మవారిని శ్రీ మహాచండీదేవి గా ఆలంకలించి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రాతఃకాల ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు సుప్రభాత సేవ లలిత సహస్రనామార్చన కుంకుమ పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సాయంత్రం అన్నమయ భజన మండలి ఆధ్వర్యంలో ఆలపించిన భజన కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాథుని నరసింహచార్యులు, ఆలయ కమిటీ ఛైర్మన్ భాచిమంచి కొండయ్య, కనకదుర్గ సేవసమాజం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

**మహాచండీయాగం.....**

పట్టణంలోని 4. 5. వార్డులలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా చండీయాగ హోమం, 18 వార్డ్ లో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి నాగేశ్వరరావు, జుట్టుకొండ సత్యనారాయణ, ఎరగాని శ్రీనివాస్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, జనార్దన్, బొడ్డు గోవిందరావు శెగ్య%శీ% శ్రీనివాస్, సుధీర్, వీ జీ కె మూర్తి, కోల మట్టయ్య ఎమ్ డీ అజీజ్ పాషా జక్కుల మల్లయ్య సుబ్బరాజు చిట్యాల అమరనాథ్ రెడ్డి నరసింహ చారి గుండా నరసింహరావు, ధనాల ప్రసాద్, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## దుర్గామాత మండపాలను సందర్శించి ఆశీస్సులు పొందిన పడాల అజయ్ గౌడ్

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్, 28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావు పల్లి, సాంబయ్యపల్లి, కోదురుపాక నీరుకుల్ల గ్రామాల లో ప్రతిష్టాత్మకంగా కొలువైన దుర్గామాత మండపాలను సందర్శించిన గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ సందర్శించి, అమ్మ వారి దీవెనలు పొందారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు.ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పడాల అజయ్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక శక్తిని, ఐక్యతను, స్ఫూర్తిని నింపుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి భక్తి కార్యక్రమాలు మన సాంప్రదాయాలు, సంస్కృతిని నిలబెట్టడంలో కీలకంగా ఉంటాయిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## స్వర్ణగిరిలో 1000 మంది భక్తులతో మణిదీప పారాయణం

భువనగిరి: స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి నవకలశ అభిషేకం, సహస్రనామార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ బాలానగర్‌కు చెందిన శ్రీ వాసవీ మహిళా సమాఖ్యకు చెందిన వెయ్యి మంది భక్తులు ఏకరూప దుస్తులతో మణిదీప వర్ణన పారాయణం చేశారు.

